

16వ పేజీలో...

## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మధిర అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేయండి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 14, ఏప్రిల్ 2025 16 పేజీలు




# ముల్కలపల్లిలో.. మరో మేడిగడ్డ?

## ట్రయల్ రన్‌కే స్ట్రీమ్‌క్రాస్ ధ్వంసం

కాలువల్లో నిరంతరం నీరు పారితే ఇంతేసంగతులా

నేల నానిందట-పిల్లర్ కూలిందట

కెనాల్ని ఎప్పుడూ పొడిగా ఉంచాలో ఏంటో

సాయిల్‌టెస్ట్ చేశామన్నారుగా మరి ఎందుకు నేలకొరిగింది

ఇప్పటిదాకా ప్రజలకు తెలియకుండా దాచిపెట్టారు

చివరికి "అవినీతిపారుదల" గుట్టురట్టు

రూ.కోట్ల నిధులు గంగపాలు








9 లో..

అశ్వారావుపేట/ముల్కలపల్లి : ప్రభాతవార్త : ముల్కలపల్లి మండల పరిధిలోని సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ సివిల్ వర్కుల డొల్లతనం మరోమారు ఆలస్యంగా బయటపడింది. పూసుగుంట-కమలాపురం పంప్‌హౌస్‌ల మధ్యన దమ్మపేట-పాల్వంచ ప్రధాన రహదారికి కేవలం కిలోమీటర్ దూరంలో 4 వప్యాకేజ్ కింద నిర్మించిన "సూపర్ ప్యాసేజ్" పిల్లర్ నేలకూలింది. బయటినుంచి వచ్చిపడే వరదల్నుంచి కెనాల్స్‌కి రక్షణ కల్పించేందుకు అవసరమైన ప్రదేశాల్లో ఈ స్ట్రీమ్ క్రాసింగ్స్ చేపడతారు. అందులో భాగంగానే కట్టిన నాల్గుపిల్లర్లున్న ప్యాసేజ్‌లోని ఒక పిల్లర్ గంగలో కలిసింది. ఇప్పుడు దీనిపైని శ్లాబ్ కేవలం మూడుపిల్లర్ల మీదనే బలహీనంగా నిలబడి ఉన్నది. ఇది జరిగి రోజులు గడుస్తున్నా ఆదివారం మధ్యాహ్నం దాకా బయటి ప్రపంచానికి తెలియనీయకుండా దాచిపెట్టడానికి నీటిపారుదల పెద్దలు ఉక్కిరిబిక్కిరైన్నట్లు తెలిసింది. మా వార్త ప్రతినిధులకు ఉప్పందడంతో అక్కడికి వెళ్ళి పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పిల్లర్ పూర్తిగా కూలిపోయింది. తిరిగి విధ్వంసానికి మేకప్ కొట్టి సమాజాన్ని మళ్ళీ దగా చేసేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. నేలకొరిగిన పిల్లర్ తీసేసి దాని స్థానంలో కొత్త నిర్మాణం పూర్తిచేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఐతే ఇది పడిపోయి ఎన్నిరోజులైంది ? ఈవిషయాన్ని గుట్టుగా ఎందుకుంచారు ? తదనంతర పరిస్థితులేమిటి ? ఇంజనీర్లు చెబుతున్న కారణాలు ఎంతవరకూ సహేతుకంగా ఉన్నాయి ? అనే అంశాలను చర్చిద్దాం



16వ పేజీలో...

# సమాజానికి ఆదర్శం.. వనజీవి జీవితం

ఆయన మరణం బాధాకరం, తీరని లోటు


వనజీవి ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు వెళదాం


వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం రూరల్ (ప్రభాతవార్త)

వనజీవి రామయ్య మొక్కలు నాటి,చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించి సమజానికే ఆదర్శవంతంగా నిలిచారని,ఆయన మరణం తీరని లోటని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలోని వనజీవి స్వగృహంలో ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి మంత్రి ,ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి నివాళుల ర్పించారు. రామయ్య రెండు రోజుల క్రితం గుండె పోటుతో మరణించిన విషయం విదితమే. ఆయన అంత్యయక్రియల కార్యక్ర మానికి హాజరైన మంత్రి రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి వారి

# ఆడ శిశువుల జాడేదీ?





9వ పేజీలో...

చింతకాని ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఇప్పటికే ఇరువురు ఆడపిల్లలు ఉండగా కొడుకు కోసం తపించిన ఆ తల్లిదండ్రులకు భగవంతుడు మరోసారి కవలల రూపంలో ఆడపిల్లలను ఇచ్చాడు... పేదరికం తో పాటు ఆర్థిక భారం కవలల

పేదరికం నెపంతో కవల్ని ఇతరుల ఒడికి చేర్చినట్లు అనుమానాలు..?

పది రోజులుగా ఆచూకీ పై సందిగ్ధత

సమాచారం ఉన్నా విచారణలో నిర్లిప్తంగా అధికారులు...

# ఏజన్సీలో నకిలీలపై నిఘా

రంగంలోకి దిగిన ఇంటిలిజెన్స్ వర్గాలు...

దొంగనోట్ల ముఠా పై రహస్య విచారణ

నిఘా వర్గాల అదుపులో అనుమానితుడు...?

కూపీ లాగితే డొంక కదిలే అవకాశం..



8వ పేజీలో...

భర్తను అడ్డు తొలగించేందుకు

# ప్రియురాలి కుట్ర

## ఐదుగురు నిందితులు అరెస్ట్



2వ పేజీలో...

# భర్తను అడ్డు తొలగించేందుకు ప్రియురాలి కుట్ర

**వివాహేతర సంబంధం**

**బట్టబయలు**

**హత్యచేయించడానికి 20 లక్షలు సుఫారి ఒప్పందం**

**అడ్వాన్సుగా ఐదు లక్షలు**

**కేసును చేదించిన ఖానాపురం హవేలీ పోలీసులు**

**ఐదుగురు నిందితులు అరెస్టు రిమాండ్**



క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 13 ప్రభాతవార్త

అగ్నిసాక్షిగా వివాహమాడింది, మూడుముళ్ల బంధాన్ని హేళన చేసింది, నిండు నూరేళ్లు కలిసి జీవించాల్సి ఉంది, భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి, కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తుంది, ఎట్టకేలకు భర్తకు తెలిసిపోయింది, ఎలాగైనా భర్తను అడ్డు తొలగించుకోవడానికి పథకం వేసింది, అక్రమ సంబంధం కొనసాగించాలని హత్యకు ప్రణాళిక రూపొందించింది, పరాయి మగాడితో కొనసాగుతున్న ఈ వివాహేతర సంబంధం నేపథ్యంలో కట్టుకున్న భర్తని కడతేర్చాలని సుపారీగ్యాంగును రంగంలోకి దించింది, సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించిన పూర్వపరాల వివరాలను ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ ఆదివారం రాత్రి వెల్లడించారు, ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన తోట ధర్మ అనే వ్యక్తి భార్యతో అదే గ్రామానికి చెందిన కొండూరు రామాంజనేయులు అలియాస్ రాము వ్యక్తికి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది, ఈ విషయం భర్త ధర్మాకు తెలియడంతో గుట్టురట్టయింది, అడ్డు వస్తున్న తన భర్తను మట్టు పెట్టడానికి మొదటి నిందితుడు రామాంజనేయులు ఎంచుకుంది, ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం గ్రామానికి చెందిన రెండవ నిందితుడు దంతాల వెంకట నారాయణ అలియాస్ రాము అనే వ్యక్తి ధర్మాన హత్య చేయాలని విషయాన్ని వివరించాడు, ఈ క్రమంలో వెంకట్ తన స్నేహితుడైన పగడాల విజయ్ కుమార్



అలియాస్ చంటి నీ మొదటి నిందితుడుకు పరిచయం చేశాడు, వీరి మధ్య ఒప్పందం ప్రకారం హత్య చేయడానికి రూ 20 లక్షలు రూపాయలు సుపారిగా ఒప్పుకున్నారు, అడ్వాన్సుగా ఐదు లక్షల రూపాయల నగదు తీసుకోవడం జరిగింది, పథకం ప్రకారం మార్చి 12వ తేదీన శశి డాబా దంసలాపురం వద్ద ఉన్నటువంటి తోట ధర్మను కిడ్నాప్ చేసిన నిందితులు నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లారు, మొదటి నిందితుడుకు వీడియో కాల్ ద్వారా ధర్మాను చూపించమని నిర్ధారించుకున్నారు, ఆ సమయంలో హత్య చేస్తామని మరి కొంత డబ్బు చెల్లించాలని రామును నిందితులు అడగడం జరిగింది, ఈ సందర్భంగా వీడియో కాల్ కట్ చేసిన రాము పలుమార్లు తిరిగి కాల్ చేసిన స్పందించలేదు, దీంతో విసుగు చెందిన నిందితులు బంధించిన ధర్మాను బెదిరించి ఫోన్ పే ద్వారా లక్ష50 వేలు నగదు, బంగారు గొలుసు తీసుకొని వదిలిపెట్టి వెళ్ళిపోయారు, ఈ మేరకు బాధితుడు ధర్మ తనకు ప్రాణాన్ని



ఉందని ఏప్రిల్ 11వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించిన ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్ వి రమణ మూర్తి పర్యవేక్షణలో కేసు విచారణ నిర్వహించారు, ఆదివారం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో సమావేశమైన సమాచారం తెలుసుకున్న పోలీసులు విశ్వశ్రీ సమాచారం మేరకు నిందితుల అరెస్ట్ చేసి కోర్టు చేసి రిమాండ్ తరలించారు, అరెస్ట్ అయిన వారిలో కొండూరు రామాంజనేయులు (మొదటి నిందితుడు) దంతాల వెంకట నారాయణ (రెండవ నిందితుడు) పగడాల విజయ్ కుమార్ (మూడవ నిందితుడు) వేముల కృష్ణ (నాలుగో నిందితుడు) బుర్రి విజయ్ (ఐదవ నిందితుడు) ఉన్నారు, నిందితుల వద్ద నుండి 90 వేల నగదు, ఐదు సెల్ ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు, వివాహేతర సంబంధంతో భర్త హత్య చేసేందుకు కుట్రపనిన ప్రియురాలు పన్నాగాన్ని పసిగట్టిన పోలీసులు అత్యంత కీలక సమాచారంతో కేసును చేదించడంతో టౌన్ ఏసిపి, ఎస్వి రమణమూర్తి అభినందించారు

# సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం ముఖ్యం

**డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్.**

తొర్రూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త,

ఆరోగ్య విషయానికి వస్తే సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఎల్వైఆర్ గార్డెన్ రోడ్డులో ఎస్ఎస్ క్లినికల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ కిన్నెర స్వాతి, డాక్టర్ కత్తి సంపత్ ఆధ్వర్యంలో అత్యాధునికి పరికరాలతో ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. వివిధ వైద్య పరిస్థితులు అనారోగ్యాలను గుర్తించడానికి ఈ ల్యాబ్‌లు సహాయపడుతాయని ఇవి వైద్యులచే రోగి యొక్క వైద్య చరిత్రను సేకరిస్తారన్నారు. అనంతరం డాక్టర్ కత్తి సంపత్ మాట్లాడుతూ రోజు రోజు అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు అందుబాటు ధరలో ఖచ్చితమైన వైద్య పరిక్షలు నిర్వహించేందుకు ఖర్చుకు వెనకాడకుండా సాంకేతిక పరికరాలతో



రోగ నిర్ధారణ పరిక్షలు చేయాలనే లక్ష్యంతో ల్యాబ్‌ను ప్రారంభించామని అన్నారు. అనేక రకాలైన పరిక్షలు అతి తక్కువ ధరలో చేస్తామని తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ కె రాజేందర్ రెడ్డి, డాక్టర్ కె యాదగిరి రెడ్డి, చాంభర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన జగ్గారావు, డాక్టర్ మనోహర్ష తదితరులు పాల్గొన్నారు.



# దివంగత నేత మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

కాటారంలోని శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాటారం గ్రామ పంచాయతి కార్యాలయంలో 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం, కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు, ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన, రూ.14లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్, రూ.2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు, రూ.3కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, రూ.3కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ, బూడిదపల్లి వరకు బీటీ రోడ్డు, రూ.2కోట్లతో గుండ్రాత్‌పల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు, రూ.కోటి 90లక్షలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మరియు 2005 మహిళా సంఘాలకు రూ.3,12,64,235ల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపనలు, పంపిణీ చేశారు. అంతకుముందు కాటారం, మహాముత్తారం, మలహర్‌రావు, మహాదేవ పూర్ మండలాలకు వైకుంఠ రథాలకు అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు రూ.20లక్షలతో అందించిన అంబులెన్స్ పలిమెల మండలానికి మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు. మాజీ సభాపతి శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్ రావు, పలిమెల మండలాలకు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ధన్వాడ పాఠశాలలో 100 డెస్క్ బెంచ్‌లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని, అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. పిల్లలను బాగా చదివించాలని ఆ క్రమంలో అన్ని హంగులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు. పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సూచించారు. మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు. మే 15 నుండి 26వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. తన తండ్రి శ్రీపాదరావు రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ఈ క్రమంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హార్ నాయక్, ఎంపీడీవో అద్దూరి బాబు, తహసిల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ నాయకులు కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, భూపెల్లి రాజు, రఘురాం, బాసాని రఘువీర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, పసుల మొగిలి, కడారి విక్రమ్, కుంభం రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, చీర్ల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోరం పుల్లయ్య వర్ధంతి కార్యక్రమం

**- పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మేకల మల్లిబాబు యాదవ్**

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్ల య్య సంవత్సరీకం సందర్భం గా ఆదివారం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ రా ష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, డి సిసిబి డైరెక్టర్ మేకల మల్లిబా బు యాదవ్, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపా టి వెంకటేశ్వర్లు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఇ ల్లందు ఎమ్మెల్యే కనకయ్యను పరామర్శించారు. ఈ సందర్భం గా వారు అక్కడకు చేరుకున్న కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అ నేక సంక్షేమ అభివృద్ధి పథకా లు చేపట్టడం జరిగిందని, ము ఖ్యంగా మేనిఫెస్టోలో ప్రకటించి న ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం, ఇంకా సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డు ల జారీ, భూభారతి పోర్టల్, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరచడం, కొత్త కొత్త సాఫ్ట్ వేర్ కంపెనీలను తెలంగాణకు ర ప్పించడం లాంటి కార్యక్రమాల ను విజయవంతంగా చేపట్టిం దని, తెలంగాణ రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఈ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాల్సి న బాధ్యత కార్యకర్తలపై ఉం దని, గతంలో రాష్ట్రాన్ని లూటీ చేసిన నాయకులు దొంగే దొంగ అన్న విధముగా మాట్లాడుతూ ఉన్నారని,దీన్ని ప్రజలు గమని స్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో షేక్ ఫతే మహమ్మద్, కోరం సురేందర్, కోరం లక్ష్మి, సాంబమూర్తి, బత్తుల వీరబా బు, చిట్టిబాబు, భూక్యా రాం బాబు,అంబటిపూడి సత్యం, డానియేలు, బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, గుగులోతు చింటూ, జానీ, ఓర రవి, మండల రాము, ఆలోత్ మోహన్, ఆలోత్ శివ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమాను లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట ,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వార్షికోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ లో జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం 8 వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, తుర్కపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు పెండెం రవి ,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు మల్లేష్, గుండాల మండల అధ్యక్షుడు వెంకన్న, సీనియర్ గ్రామీణ వైద్యుడు పెంటయ్య, సోమ లింగాచారి పాల్గొన్నారు

## అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మనే ప్రసాదిస్తుంది

**- ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ మహమూద్ పాషా**

భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త:



మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ కొప్పుల మురళి జన్మదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని బ్లడ్ బ్యాంక్ నందు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలు , తల సేమియా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ మహమ్మద్ పాషా మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత పుట్టినరోజు అంటే కేక్ కటింగ్ లు పార్టీలు జరుపుకునే రోజులలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్యంగా ఉన్నవారు మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు అని అన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు 21 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సి న పరిస్థితి ఉందని అన్నారు. అలాగే ప్రతి రోజూ గర్భిణీ మహిళలకు సకాలంలో రక్తం సరియైన సమయంలో దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారని, అలాగే ఎందరో. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది తెలిపారు. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపడవచ్చు అని అన్నారు. రక్త నిలువలు పెంచేందుకు స్వచ్ఛందంగా యువత ,విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వలన మనిషి శరీరంలో రక్త ప్రసరణ సక్రమంగా ఉండటంతో పాటు గుండె సంబంధిత వ్యాధుల నుండి కూడా కాపాడటంతో పాటు మనిషి ఆయుషుని పెంచుతుందని అన్నారు. అడగానే స్పందించి అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేసినా ప్రతీ ఒక్కరికీ మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 20 మంది రక్తదానం చేశారని ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి తెలియజేశారు. అనంతరం రక్తదాతలకు డొనేషన్ సర్టిఫికెట్స్, పండ్లు , ఫ్రూటీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి , ట్రస్టు నిర్వాహకులు జయరాం, ఎడ్విన్ కిషోర్, బురం. నవీన్, శ్రీకాంత్, పడిదెల వంశీ, ఆనంద్, అజిత్, ఉమామహేశ్వరరావు, లోకేష్, మధుసూదన్ రావు, టి నవీన్, సారయ్య, రాజు, చంటి, భాను ప్రకాష్, పవన్ కళ్యాణ్, సాయి వీరేష్, విజయ్ ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ చందు, శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర శ్రీకాంత్ ఆశయ సాధనకు కృషి చేయండి

**- సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ**

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్ మృతి తీరని లోటు అని, వారి సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా నాయకు లు దుగ్గి కృష్ణ అన్నారు. కామేపల్లి మండ లం పింజరమడుగు గ్రామంలో దేగల రాంబాబు అధ్యక్షతన ఆదివారం నిర్వ హించిన ఎర్ర శ్రీకాంత్ సంతాప సభలో ఆ యన పాల్గొని ప్రసంగించారు. కమ్యూనిస్టు ఉద్యమానికి, కార్మిక వర్గానికి తీరని లోటు అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి కృషి చేయాలని కోరారు. ఈ సంతాప సభలో పార్టీ సీనియర్ నాయకులు, శాఖ కార్యదర్శి కిన్నెర రామ చంద్రయ్య, సీనియ ర్ నాయకులు ఇంజం నాగభూషణం, కాటినేని కృష్ణమూర్తి, కంకిపాటి వీరభద్రం, గుల్లపల్లి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## భద్రాచలం చెక్‌పోస్టు మీదుగా తరలివెళ్ళిన గోవులు

**-బూర్గంపహాడ్‌లో పట్టుబడిన వైనం**

భద్రాచలం, ప్రభాతవార్త :




భద్రాచలం అంతరాష్ట్ర చెక్‌పోస్టు మీదుగా తరలివెళ్లిన గోవులు బూర్గంపహాడ్‌లో పట్టుబడడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. వివరాలలోకి వెళితే ఒరిస్సా నవరంగ్ పూర్ నుండి హైదరాబాద్‌కు 32 గో సంతతి (20ఎద్దులు, 8 ఆవులు, ఒక పెయ్య దూడ, మూడు కోడె దూడలు)తో భద్రాచలం మీదుగా వెళ్తున్న లారీని బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకొని పాల్వంచ అన్నపూర్ణ గో సంరక్షణ సమితికి అప్పగించిన ఘటన ఆదివారం వెలుగు చూసింది. వీటిలో నాలుగు ఆవుల పరిస్థితి విషమంగా ఉందని, మూడు ఆవులు, రెండు ఎద్దులు చనిపోయినట్లు గో సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఆంధ్ర రత్న ఆంజనేయ శర్మ తెలియజేసారు. పశ్వు, కూరగాయలు లోడు లాగా ట్రే ల మధ్యలో గోవులను పెట్టి తీసుకు వెళ్లడం గమనార్హం.

## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ప్రభుత్వ గిరిజన ఐటిఐ కళాశాల

చుంచుపల్లి , ఏప్రిల్ 13 ప్రభాతవార్త :




మండలంలోని ఇటు విద్యానగర్ కాలనీ పంచాయతీ కి అటు చుంచుపల్లి పంచాయతీ కి మధ్య ప్రభుత్వ భూమి ఉంది. అట్టి భూమినిగతంలో 2014వ సంవత్సరంలో కొంతమంది భూ భకాసురులు కాజేయాలనిచూసారు. అప్పుడు స్థానికులు అప్పటి ఎమ్మెల్యేగా ఉన్నటువంటి జలగం వెంకటరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. చుంచుపల్లి మొత్తం ఏజెన్సీప్రాంతం కావడం తోఆయన వెంటనే స్పందించి ఇక్కడగిరిజన ఐ.టి.ఐ ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వంతోసంప్రదించి ప్రతిష్టాత్మకంగాఏర్పాటు చేయించారు. ఎంతో మంది గిరిజన బిడ్డలకు విద్యాలయంగా ఉండాల్సిన విద్యాలయంప్రభుత్వ విద్యాధికారులనిర్లక్ష్యంవల్ల తరగతి గదులలో ప్రభుత్వం ఎంతో డబ్బు ఖర్చుచేసిఏర్పాటు చేసినటువంటిఫ్యాన్లు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ సమాగ్రి



సైతం దొంగలపాలై నిరుపయోగంగా మారి మందుబాబులకు, పేకాట రాయుళ్లకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగామారిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పోలీసులు సైతం ఈ కళాశాల వైపు కన్నెత్తి చూడక పోవటంతో గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇటువంటి మారుమూల ప్రాంతాలలో అధికారులు మరింత దృష్టి సారించాలని రెండు గ్రామాలోని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయం నందు డివిజన్ స్థాయిలో టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ అధ్యక్షతన పతాకావిష్కరణ యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి.లక్ష్మినారాయణచే రాష్ట్ర కార్యదర్శి బి.రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఉపాధ్యాయ సమస్యల మీద టీఎస్‌యూటీఎఫ్ రాజి లేని పోరాటం చేస్తుందన్నారు. టీఎస్ యుటిఎఫ్ పోరాటం వల్లనే ఉపాధ్యాయ సమస్యలు చాలా వరకు సాధించుకున్నామన్నారు.రానున్న కాలంలో ఉపాధ్యాయ సమస్యలపై సంఘం నిర్వహించే పోరాటాలకు ఉపాధ్యాయులు కదిలి రావాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డీఏలు, పీఆర్సీ పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు,వంటి సమస్యలు వెంటనే నెరవేర్చాలని కోరారు. వెంటనే ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల మీద స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ టి బాలు, పూర్వా జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వర్లు, పూర్వ జిల్లా కార్యదర్శి సిహెచ్ అనిల్, సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్ , భద్రాచలం అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి టి రమేష్, భద్రాచలం ఉపాధ్యక్షులు ఎం రమేష్, మండల కార్యదర్శి సైదులు, ప్రసాద్, భారతి,కరుణకుమార్ ,దుమ్ముగూడెం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్, భద్రాచలం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాసరావు, సీనియర్ రిటైర్డ్ నాయకులు జీవి సత్యనారాయణ, పి విజయబాబు, జీ వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మహిళా కార్యదర్శి అనిత, భద్రాచలం కార్యదర్శి టి పూజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడటమే వెంకటేశ్వర్లుకు ఇచ్చే ఘన నివాళి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



ప్రజా సమస్యలపై ప్రజలను కదిలించి నిరంతరం పోరాటాలు నిర్వహించడమే అమరజీవి కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు 9వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు యు. జ్యోతి అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి ఆవిష్కరించారు. కామ్రేడ్ కాపుల చిత్రపటానికి పార్టీ సీనియర్ గజ్జల రాజు, కార్యదర్శివర్గ సభ్యులు డి.సీతాలక్ష్మిలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు ప్రజలతో మమేకమై తలలో నాలుకల నిత్యం ప్రజా సమస్యలపై కృషి చేసేవారని అన్నారు. భద్రాచలం పట్టణంలో కార్మిక సమస్యలపై అనేక కొత్త సంఘాలను ఏర్పాటు చేసి కార్మిక రంగ నిర్మాణంలో విశేషమైన కృషి చేశారని అన్నారు. కార్మికుల సమస్యల తో పాటు సామాజిక సమస్యలపై కృషి చేశారన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో పాలకుల అవలంబిస్తున్న విధానాల వల్ల రోజు రోజుకి పేదరికం పెరిగిపోతుందని ప్రజలు సమస్యల సుడిగుండంలో చిక్కుకుంటున్నారని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు మనం ఇచ్చే ఘన నివాళి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు,డి.సీతాలక్ష్మి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, కనక శ్రీ, శాఖ కార్యదర్శిలు కాకా రమణ, డి.రామకృష్ణ,సీత,కాపుల దుర్గారావు, గజ్జల రాజు,వెంకటేశ్వర్లు సతీమణి కాపుల లక్ష్మి, కుమార్తె రమ్య, సభ్యులు రాయల రాములు,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిరిదర్బార్ రద్దు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ప్రతి సోమవారం నిర్వహించే ఐటీడీఏ లోని గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ప్రభుత్వ సెలవు కాబట్టి ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ఆదివాసి గిరిజన ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఐటీడీఏ కార్యాలయంకు రావద్దని ఆయన తెలిపారు.

## అడవుల్లో మందుపాతరలు - ఆదివాసులను అడ్డుకుంటున్న మావోయిస్టులు

**-ఆదివాసీ యువజన సంఘం పేరిట వెలసిన కరపత్రాలు**

చర్ల, ప్రభాతవార్త :



అడవుల్లో మందుపాతరలు – ఆదివాసులను అడ్డుకుంటున్న మావోయిస్టులు అంటూ ఆదివారం ఆదివాసీ యువజన సంఘం పేరిట కరపత్రాలు దర్శనమిచ్చాయి. వెంకటాపురం – వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో వెంకటాపురం, వాజేడు మండలాల్లోని ఆదివాసీ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తూ మావోయిస్టులు పత్రిక ప్రకటన విడుదల చేశారని, ఆపరేషన్ కగార్ దాడి నుంచి రక్షణ పొందడానికి కర్రెగుట్టలపై బాంబులు పెట్టామని, అటువైపు వేటకు, తునికాకు సేకరణకు, ఇతర అటవీ ఉత్పత్తుల కోసం ఎవరూ వెళ్ళకూడదని ఆదివాసీ ప్రజలకు హుకుం జారీ చేశారని పేర్కొన్నారు. నిత్యం ఆదివాసీ ప్రజలపై ఆధారపడి బ్రతికే మీరు, అడవులే ఆధారంగా జీవనోపాధి పొందుతున్న ఆదివాసీ ప్రజలను అడువుల్లోకి రావొద్దని చెప్పే అధికారం మీకెవరిచ్చారు ..? భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను నియంత్రించే అధికారం మీకెక్కడిది ..? అడువువల్లో విచ్చలవిడిగా మందుపాతరలు పెడితే ఆదివాసీలు బతికేదెలా అంటూ ప్రశ్నలు ఆ కరపత్రాలలో పేర్కొని ఉంది.

## గ్రామ పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కుమారుడు దొడ్డి హరిసాయి, సింధు దంపతుల కుమార్తె అన్విత జన్మదినం సందర్భంగా చర్ల గ్రామ పంచాయతీ కార్మికులకు ఆదివారం బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ చేతుల మీదుగా చర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం దొడ్డి తాతారావు తమ మనుమరాలు జన్మదినాన్ని పురస్కరించుకుని కార్మికులకు బట్టలు, పళ్ళు, స్వీట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో.కన్వీనర్ అయినవోలు పవన్, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, సీతాపతి, సూర్యనారాయణరాజు, అంకాల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, పంజా రాజు, తోట మల్ల రవి, తడికల బుల్లబ్బాయి, సృజన, కుకడప్పు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుందాం

**-బెల్లంకొండ వాసుదేవరావు**

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు మాట్లాడుతూ...నేడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు బూర్గంపాడు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించాలని,బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులర్పించి రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని అందరికీ తెలియజేయాలని, వారి యొక్క జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మండల కాంగ్రెస్ బూర్గంపహాడ్ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటే, వాజిద్, నాగ మురళి పాల్గొన్నారు.






## దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే డా.తెల్లం పర్యటన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండల పరిధిలోని రామారావుపేట గ్రామానికి చెందిన వర్సా చైతన్య అకాల మృతిచెందడంతో దశదినకర్మలలో పాల్గొని వారి కుటుంబసభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మండలంలోని చిన్నబండిరేవు బైరాగులపాడు గ్రామంలో పర్యటించి పలు శుభకార్యాలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెం సత్యనారాయణమూర్తి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీని పొడిగించాలి

**-జనసేన పార్టీ నేత వెంకటేశ్వరరావు**

సారపాక, ప్రభాతవార్త :

రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీ నేటితో ముగుస్తుండగా పలువురు నిరుద్యోగ యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పినపాక నియోజకవర్గ జనసేన పార్టీ జనసేవకుడు గోవిందు వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజులుగా ఈ స్కీమ్‌కు అప్లై చేద్దామంటే సర్వర్ పనిచేయక గంటల కొద్ది సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ కార్యాలయాలు సోమవారం వరకు సెలవులు ఉండటం వలన చాలా మంది కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పెండింగ్ లోనే ఉన్నాయని, కారణంగా అప్లై చేసుకోలేని వారు ఇంకా చాలామంది ఉన్నందున గడువు పొడిగించాలని కోరారు. ఇప్పటి వరకు నమోదు చేసుకున్నవారు సంబంధిత పత్రాలను సోమవారం లోగా ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని తెలియజేశారు.



## పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఇవ్వాలి

**-దుమ్ముగూడెం మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాస్ ఆవేదన**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేసి కొనసాగుతున్న పార్టీ నాయకులను గుర్తించాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు తన ఆవేదనను పార్టీ అధిష్టానానికి తెలియపరిచారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. భద్రాచలం ఎస్టీ నియోజకవర్గంలో గల దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దుమ్ముగూడెం మండలంలో దుమ్ముగూడెం టౌన్ అధ్యక్షుడిగా, మండల యూత్ అధ్యక్షుడిగా, సొసైటీ డైరెక్టర్‌గా ఐదు సార్లు మండల అధ్యక్షుడు పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సీనియర్ నాయకులకు విలువ లేకుండా పోయిందని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల చుట్టూ తిరుగుతూ భజన చేసే నాయకులకు ఇచ్చే విలువను ప్రజల మధ్యన ఉండే మాలాంటి నాయకులకు గుర్తింపు ఇవ్వాలని అధిష్టానంకు విజ్ఞప్తి చేశారు. బీసీ కులానికి చెందిన మాకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోవడంతో నామినేటెడ్ పదవులను ఇవ్వాలని, కష్టపడి పనిచేసిన నాయకులను గుర్తించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

# ఏజెన్సీ వైద్య సేవల పై జిల్లా యంత్రాంగం స్పెషల్ ఫోకస్...

- తీరిన వైద్యుల కొరత, మారుమూల ప్రాంతాలకు విస్తరించిన స్పెషాలిటీ వైద్యసేవలు...
- పెరిగిన ప్రసవాలు మరియు ఇతర స్పెషాలిటీ సేవలు
- తీరిన డయాలసిస్ రోగుల పాట్లు....
- మందులు మోలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు...
- అధికారుల చొరవపై హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు..
- వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు...

కొత్తగూడెం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు అధికారుల సమన్వయంతో వైద్య ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇస్తూ ప్రోత్సహిస్తూ జిల్లాలోని గిరిజన మరియు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జిల్లాలో గత సంవత్సరంలో ముఖ్య మంత్రి మరియు మంత్రులు ఆదేశాలు మేరకు వైద్యం పై శ్రద్ధ పెట్టి అధికారులు కొత్త మెరుగులు దిద్దుతున్నారు. వివరలోకి వెళ్తే...

### - తీరిన స్పెషలిస్ట్ వైద్యుల కొరత...

ప్రసూతి వైద్యులు మరియు స్పెషాలిటీ వైద్యుల కొరత వేధిస్తున్న తరుణంలో అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి నియమాకాలు చేపట్టారు తద్వారా మారుమూల ప్రాంతాలైన ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల మరియు భద్రాచలం వంటి ఆసుపత్రులలో వివిధ నిష్ణాతులైన వైద్యులు అందుబాటులోకి వచ్చారు. గతంలో నెలకు కేవలం 150 నుండి 200 ఉన్న ప్రసవాల సంఖ్య నేడు 538 కి చేరినది, ఎక్కడికక్కడ సుఖప్రసవానికి సంబంధించిన ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు, స్కానింగ్ వైద్యులు, ఆపరేషన్ కు సంబంధించిన పరికరాలు మరియు ఇతర వసతులు అన్నీ ఆసుపత్రులలో కల్పించారు.

### - తీరిన డయాలసిస్ రోగుల పాట్లు....

గతంలో డయాలసిస్ రోగుల వారి వైద్యం కోసం నెలలు కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. రోగి చనిపోతే తప్ప ఇతరులకు స్లాట్ దొరికే పరిస్థితి ఉండకపోయేది. అలాంటిది నేడు సుమారు 53 మిషన్లతో 248 మంది సేవలు పొందుతూ 170 ఖాళీలు ఉన్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం మరియు చర్ల వంటి మారుమూల ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తో అతి స్వల్ప కాలంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల కిడ్నీ రోగుల పాట్లు తప్పించినట్లు అయింది. చర్ల లాంటి మారుమూల గిరిజన ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అనేది గిరిజనులకు వైద్య సేవలు చేరువ చేయడంలో జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యుల



చిత్తశుద్ధికి నిదర్శనం.

### - ఇల్లందులో మొదలైన ఫిజియోథెరపీ సేవలు..

ఫిజియోథెరపీ చికిత్స కొరకు రోగులు తమ సొంత ఖర్చులతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే వారు, డాక్టర్ ఉన్నప్పటికీ పరికరాలు లేవని డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ద్వారా తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జిల్లా స్థాయి నిధులు తో రెండున్నర లక్షలతో ఫిజియోథెరపీ పరికరాలు మంజూరు చేయడం జరిగింది. తద్వారా రోజుకు 15 మంది రోగులు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారు.

### - విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ తీరిన మందుల కొరత....

విష జ్వరాలు జిల్లాలో విపరీతంగా విజృంభిస్తున్న వేళ జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రుల సమన్వయంతో మందులు మరియు రక్త పరీక్షల కొరకు కావలసిన రీఏజెంట్స్ కొరకు సుమారు 90 లక్షల రూపాయలు మంజూరుచేసి మందుల కొరత తీర్చారు. తద్వారా రోగులపై ఆర్థిక భారం పడకుండా చేశారు.

### - మొదలవ్వనున్న కొత్త ఆసుపత్రుల భవంతులు :

ఇల్లందులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఇటీవలే రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కాగా త్వరలో అశ్వారావుపేట, బూర్గంపహాడ్ మరియు చర్ల ఆసుపత్రుల భవంతుల శంకుస్థాపనలు జరగనున్నాయి.

### - వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు :

జిల్లాలో ఎండలు మండిపోతున్న వేళ రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఆసుపత్రిలో త్రాగునీటి కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్, కూల్ వాటర్ ఫ్రీజ్ లు, కారిడార్లలో సరిపడా ఫ్యాన్లు, వార్డులలో కూలర్లు మరియు ఆపరేషన్ వార్డులో ఏసీలు ఏర్పాటు చేసి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ప్రణాళికలతో ఏర్పాటు చేయడం జరిగింది.

### - అభినందించిన కలెక్టర్ :



ఎప్పటికప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తున్న జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు, వివిధ ఆస్పత్రి సూపెరింటెండెంట్, అంకిత భావంతో మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్ అభినందించారు. వైద్య సిబ్బంది మరింత బాధ్యతలతో సేవలు కొనసాగించాలని వారు కోరారు.

# హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్

కొత్తగూడెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త:





జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జిని కలిసిన హైకోర్టు జడ్జి జస్టిస్ కే. శరత్ ను ఐటీసీ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సన్న బియ్యం పథకం పక్కదారి పట్టకుండా చూడాలి

### - సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టడం హర్షనీయం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం బాగుందని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. నేడు ఆయన వండి తిని బియ్యం బాగున్నాయని హర్షం ప్రకటించాలి. అన్ని రేషన్ షాపుల్లో ఈ విధంగా ఉన్నాయో లేదో అని అనుమానం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పథకం పేదలకు ఎంతో ఉపయోగమని తెలంగాణ రాష్ట్రంలో పండే సన్న వడ్లను కొనుగోలు చేసి ఆ బియ్యంను పేదలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం కలగాలంటే ముఖ్యమంత్రి మంత్రులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేదల ఇండ్లలో అన్నం తినడం కాకుండా వారి వారి కుటుంబ సభ్యులతో రేషన్ షాప్ బియ్యం వండించి తినాలని ఆయన కోరారు. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన అన్నారు. సన్న బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని. రేషన్ షాపుల వారు అవినీతి అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్సులు రద్దు చేసి నిరుద్యోగులకు ఆ షాపులు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న బియ్యం పథకం ఆర్భాటాలు కాకుండా పేదలకు నమ్మకం కలిగేలా సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పండే సన్న వడ్లు కొనుగోలు వల్ల రైతులకు కూడా ఉపయోగం జరుగుతుందని దాని ద్వారా సన్న బియ్యం పథకం కూడా సక్రమంగా అమలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష

కొత్తగూడెం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న బయో కెమిస్ట్(ఈ1 గ్రేడ్) జమేదార్(టి ఎస్ గ్రేడ్ –ఈ) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. బయో కెమిస్ట్(ఈ1గ్రేడ్) ˇ1 ఖాళీ కు గాను అర్హులయిన ఖ9ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ9ఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. జమేదార్(టి ఎస్ గ్రేడ్ –ఈ) ˇ26 ఖాళీలకు గాను అర్హులయిన ఖ77ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ 70ఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు మరియు జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ ఆర్‌సి బెనెడిట్ట్ నికోలస్ గార్లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు మరియు జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ ఆర్‌సి బెనెడిట్ట్ నికోలస్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, ఎస్ఓ టు జిఎం(సెక్యూరిటీ) జే.వేణు మాధవ్, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్ జి.రాంచందర్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ చింతా శారద మరియు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శనిగరపు కుమార్కు ఘన సన్మానం

**రుద్రంపూర్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ నందు పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ మార్చి 31న పదవి విరమణ పొందిన శ్రీ శనగరపు కుమార్ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస సవేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ పాల్గొని శాలువాతో సత్కరించడం జరిగింది, వక్తలు మాట్లాడుతూ.... శనగరపు కుమార్ అండర్ గ్రౌండ్ నందు బదిలీ పిల్లర్,గా ఎం.జె.డబ్ల్యూ, గా, కోల్ కట్టర్ గాపనిచేస్తూ అనంతరం సివిల్ డిపార్ట్మెంట్ సర్ఫేస్ పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేయడం జరిగింది, వారు ఎంతో అన్యోన్యంగా ఉద్యోగులతో కలిసిమెలిసి ఉండి, డిపార్ట్మెంట్ లో ఎవరికీ ఏ సాయం కావాలన్నా ముందుండి వారు సహాయ సహకారాలు అందించేవారు, వారు రిటైర్డ్ అయినా సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితం గడపాలని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బి రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రటరీ సెంట్రల్ మెంబర్స్, ఎం కొమురయ్య, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె. నటరాజ్, నాయకులు కలవాల శ్రీనివాస్, వై శంకర్ రావు, సాంబమూర్తి, భరత్, పోశం శ్రీనివాస్, గోవర్ధన్, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి...

**- వనజీవి ఆశయాలను కొనసాగించాలని రజాక్ పిలుపు**

**- వనజీవి రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించిన రజాక్**

**రుద్రంపూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**




హరిత ప్రేమికుడు, పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య పార్థివ దేహానికి ఆదివారం ఖమ్మం లోని ఎదులాపురం మున్సిపాలిటీలో ఐఎన్టియుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ రెడ్డిపల్లిలో నివాళులు అర్పించి,సంతాపం తెలిపారు . వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని చెలియజేశారు . వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తితో ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కె గౌస్, అన్నం శ్రీనివాస రావు,మల్లికార్జున్, మధు, షాంశీర్, కె ఎన్. రాజశేఖర్, మస్తాన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త ఏప్రిల్ 13:**

ఏప్రిల్ 14 వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి ఉన్నందున కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం రద్దు అయినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కావున ప్రజలెవరు ఐ డి ఓ సి కార్యాలయంకు రా వద్దని కోరారు.

## మండలంలో ఘనంగా మట్టల ఆదివారం జరుపుకున్న క్రైస్తవలు

**చండ్రుగొండ ప్రభాతవార్త :**



మండలంలోని ఉన్న చర్చిలలో ఆదివారం ఆయా పాస్టర్స్ అండ్ ఫాదర్స్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారం ఘనంగా జరుపుకున్నారు క్రైస్తవులు గత కొద్ది రోజుల నుండి ఉపాస ప్రార్థనలో భాగంగా ఒలివల కొండ పైన ప్రార్థనలు చేసిన పరిశుద్ధుడు యేసయ్య ఊరులోనికి వచ్చిన సందర్భంగా ఈత మట్టలకు పూలను గుచ్చి అవి చేత పట్టుకొని క్రైస్తవులు ఊర్లోనే హోసన్న హోసన్నా అంటూ వీధులలో పాటలు పాడుకుంటూ ప్రార్థనలు నిర్వహించినారు అనంతరం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టినారు గానుగుపాడు లోని సీఎస్ఐ చర్చి లో ఫాస్ప్టేట్ చైర్మన్ రెవరెండ్ . ఆంద్రోస్ పాస్టర్ ఆధ్వర్యంలో ఈతమటలతో గ్రామంలో వీధుల్లో హోసన్నా హోసన్నా అంటూ ప్రార్థన నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేసినారు,

## రేగళ్ల మాజీ సర్పంచ్ రామకోటి షష్టిపూర్తి మహోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**




లక్ష్మీదేవి పల్లి మండలం ఉమ్మడి రేగళ్ల పంచాయితీ మాజీ సర్పంచ్ బాదావత్ రామకోటి షష్టిపూర్తి మహోత్సవము ఆయన మనుమడు, మనుమరాళ్లు బాధావత్ రామకృష్ణ కుమారులు, కుమార్తెల వస్త్రాలంకరణ చెవులు కుట్టించు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని రామకోటి దంపతులను శాలువా,బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాంజలి జ్యువెలరీస్ అధినేత ఎన్.పి నాయుడు,కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, భద్రయ్య నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య మృతి దేశానికి తీరని లోటు: తిప్పర్తి శివ

**- రామయ్యకు ఘనంగా నివాళులు**

**జూలూరుపాడు ప్రభాతవార్త:**

వృక్ష ప్రేమికుడు మన జీవిరామయ్యకు వనజీవి రామయ్యకు ఆదివారం జూలూరుపాడులో ఆరోగ్య జీవన యాత్ర (వాకర్స్) ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన మృతికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మోనం పాటించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తిప్పర్తి శివ మాట్లాడుతూ ఇంటి పేరును మన జీవిగా మార్చుకొని కోటికి పైగా మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు గ్రహించిన దరిపల్లి రామయ్య మృతి దేశానికి రాష్ట్రానికి తీరని లోటు అన్నారు పర్యావరణ పరిరక్షణకు అంకితమై ఆయన హరిత యాత్రను కొనసాగించారని అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ మొక్కలు నాటే ఉద్యమాన్ని కొనసాగించారన్నారు రామయ్య జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వందనపు కమలాకర్ రావు షేక్ బుడెన్ పాషా వేల్పుల నరసింహారావు పెండ్యాల నరేష్ వేముల నాగేశ్వరరావు కొండ వెంకటేశ్వర్లు నవీన్ రాథోడ్ వెంకటప్పయ్య శంకర్రావు మార్కా పూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






## పర్యావరణ పరిరక్షకుడు వనజీవి రామయ్య

**- వనజీవి మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల**

**పాల్వంచ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సుమారు కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య ధన్యజీవి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పర్యావరణం ను కాపాడేందుకు సుమారు కోటి మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు పొందిన దరిపల్లి రామయ్య ఆకస్మిక మృతి పట్ల కొత్వాల సంతాపం తెలిపారు. మెడలో వృక్షో రక్షితి రక్షితః అనే ఆకుపచ్చ బోర్డు కట్టుకొని ప్రకృతి పరిరక్షణకై విశేష ప్రచారం గావించిన రామయ్య మృతి ప్రకృతి ప్రేమికులకు,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తీరని లోటు అన్నారు. వనజీవి రామయ్య ఆశయాలను నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మూడు తరాల వారసులతో ఆత్మీయ సమ్మేళనం

**జూలూరుపాడు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**



నేటి పరిస్థితుల్లో ఉమ్మడి కుటుంబాలు అంతరించి పోతున్నాయి, ఉరుకుల పరుగుల జీవితంలో ఉద్యోగం కోసం ఒకరు, పిల్లల చదువుల కోసం మరొకరు, బతుకుదెరువు కోసం ఇంకొకరు, ఇలా కన్న తల్లిదండ్రులు రక్త సంబంధాలను, పల్లెలను వదిలి పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. బంధాలు బంధుత్వాలు, ప్రేమానురాగాలు, ఆప్యాయతలు, ఆత్మీయులకు దూరంగా యాంత్రిక జీవితంలో పడి ఎవరికి వారే రెక్కలొచ్చిన పక్షుల్లా కాలంతో పాటు పరుగులు పెడుతున్నారు. పట్టణాల్లో మాయమైన ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ కాస్త ప్రస్తుతం పల్లెలకు తాకింది. దీంతో ఉమ్మడి కుటుంబాలను చూద్దామంటే కార్యక్రమంలో మచ్చుకైనా కనిపించే పరిస్థితులు లేకుండా పోతున్నాయి. శుభకార్యాలు చుట్టపు చూపుగా వచ్చి వెళ్లడం తప్ప అంతా కలిసి యోగక్షేమాలను బంధుత్వ మాధుర్యాన్ని పంచుకునే సమయమే లేకుండా పోతుంది. ఈ క్రమంలో మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఢిల్లీ పుల్లయ్య వెంకమ్మ గారి వంశవృక్షం అయినా ఢిల్లీ గోపయ్య కృష్ణవేణి దంపతులు, ఢిల్లీ రామయ్య పద్మావతి, ఢిల్లీ వెంకటేశ్వర్లు సీతమ్మ దంపతులకు చెందిన మూడు తరాలకు చెందిన వారంతా డిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి సమీపంలో ఉన్న మామిడి తోటకు వెళ్లి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ సుమారు వందమంది కుటుంబ సభ్యులను అంతా ఒకే చోటకు చేర్చాడు. దీంతో ఉదయం నుండి రాత్రి వరకు అక్కడే ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడిపాడుతూ తోటలో గడిపారు. వచ్చిన వారంతా ఆత్మీయ పలకరింపులు యోగక్షేమాలు పిల్లల చదువులు పెద్దల పరిచయ కార్యక్రమాలు గత కాలం నాటి జ్ఞాపకాల ఆపాద మధురాలను నెమరు వేసుకున్నారు. వనంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దలకు సన్మానాలు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నేటితరం యువకులు ఆదర్శంగా తీసుకునేలా నిర్వహించారు. ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోతున్న ఈ రోజుల్లో మూడు తరాల చెందిన కుటుంబ సభ్యులంతా ఒకే చోటికి చేరి ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ బలోపేతం చేసి రక్త సంబంధాల విలువ పెంచేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శనీయంగా నిలిచింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ

- భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు తీర్పు వల్లనే ఈ వర్గీకరణ సాధ్యమైనది
- వర్గీకరణకు యావత్తు సమాజం సహకారం అందించింది
- మాకు సహకరించిన సమాజానికి ఎప్పుడూ కృతజ్ఞతగా ఉంటాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ గ్రహీత మంద కృష్ణ మాదిగ



**ముదిగొండ ప్రభాతవార్త:**

ప్రపంచవ్యాప్తంగా భూమి లేని వారైనా ఉన్నారు కానీ ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మనదేశంలోని ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. మండల పరిధిలోని వల్లభి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట హైదరాబాదు నుండి కోదాడ మీదుగా వల్లభి గ్రామానికి చేరుకొని ప్రధాన సెంటర్ నుండి సీతారాముల దేవస్థానంలో పూజలు నిర్వహించి కాలినడకన ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహాన్ని ఆవిష్కరించి సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భారతదేశంలో ముగ్గురు మహనీయులు జన్మించారని ఆ ముగ్గురు మహాత్మ జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రావ్ , డాక్టర్ అంబేద్కర్ మహనీయుల కుటుంబాలకు మనమెంతో రుణపడి ఉన్నామని తెలిపారు. ఆ ముగ్గురు పుట్టకపోతే ఈ వర్గాలకు ఈమాత్రం కూడా అవకాశాలు దొరికేవి కావన్నారు. కొన్ని కులాల వారే సంపద కలిగి ఉండాలని, స్వేచ్ఛగా తిరగాలని, సేవ చేయాలని ఈ దేశ సంస్కృతిలోనే ఉందని, కానీ వేల సంవత్సరాల క్రితం పుట్టిన మనల్ని ఈనాటికి అంటరాని వారిగానే చూడటం ఈ దేశంలో మాత్రమే ఉందని ఆవేదన చెందారు. ఈ కుల వ్యవస్థలో దళిత కుటుంబాలలో పుట్టిన బలహీన వర్గాలలో పుట్టిన ఎందరో మహానుభావులు ఈ దేశంలో కుల వివక్షనకు గురవుతూనే ఉన్నారన్నారు. 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని కానీ నేడు రాజ్యాంగం వల్ల సుప్రీంకోర్టు తీర్పు వల్ల వర్గీకరణ సాధించుకున్నామన్నారు. నేడు వర్గీకరణ న్యాయమైందని యావత్ సమాజమే తోడుగా నిలిచిందని వారందరికీ ఎప్పుడు కృతజ్ఞతలు తెలుపుతూ ఉంటామని తెలిపారు. వర్గీకరణ ఈ రెండు మూడు రోజుల్లోనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టపరంగా అమలవుతుందని రానున్న రోజుల్లో తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని ఆ బాధ్యత సీరియస్ గా తీసుకోవాలన్నారు. ఎంత కష్టం వచ్చినా చదివే విషయంలో ఏమాత్రం తగ్గొద్దని రేపటి పిల్లల భవిష్యత్తుకు పునాది వెయ్యాలని అన్నారు. రానున్న రోజుల్లో మన పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నరసయ్య మాదిగ, మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ, ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ, వినసపల్లి అశోక్ మాదిగ, కూరపాటి సునీల్ మాదిగ, తూరుగంటి అంజయ్య మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, నూకల నాగేశ్వరరావు మాదిగ, బొడ్డు అనిల్, పగిడి కత్తుల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడు నారపోగు వెంకటేశర్లు

- మాజీ ఎంపీపీకి నివాళులర్పించిన గ్రామ పెద్దలు

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 13 :**

మండలంలో అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడుగా నిలిచి మండల ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచి న వ్యక్తి మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు అని మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. ఆదివారం వందనం గ్రామంలో మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు స్మారక స్థూపం వద్ద ఏర్పాటుచేసిన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారపోగు బ్రతికినంతకాలం ప్రజలతో మమేకమై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎదిగి గొప్ప గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా నిలిచారు అని ఆయన కొనియాడారు, అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని. నారపోగు వెంకటేశ్వర్లు లాంటి వ్యక్తిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ప్రజలందరితో కలిసి మంచి ఆలోచన విధానాలతో ముందుకు నడవాలని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో వందనం గ్రామ పెద్దలు సుంకు నాగిరెడ్డి, అప్పి రెడ్డి హరీష్, లింగయ్య, సూర్యదేవర పర్వత లింగ.చారి, షేక్ పాషా, షేక్ బడే సాహెబ్, నారపోగు రాజేష్, నారపోగు వాసు, కోరిపల్లి శ్రీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించిన వాళ్లంతా అర్బన్ నక్సలైట్లేనా ?

- ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రజల హక్కు
- జమ్ముల జితేందర్ రెడ్డి

**బోనకల్,ప్రభాతవార్త :**

ప్రస్తుతం భారతదేశంలో జరుగుతున్న ఆగడాలను, దోపిడీలను ప్రశ్నిస్తున్న వాళ్లని అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మోటమర్రి గ్రామంలో గ్రామ శాఖ సభ్యులు మరీదు మల్లయ్య, వంగాల నరేందర్ అధ్యక్ష వర్గంగా జరిగిన శాఖ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోనే అత్యంత పెద్దదైన ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కుల హననం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్వరూపంలో ప్రశ్నించటమే ప్రధాన హక్కని, అది పాలకులను, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన బాధ్యత పౌరులపై ప్రతిపక్షం నాయకులపై ఉందని ఆయన గుర్తు చేశారు. వాస్తవానికి ప్రజాస్వామ్య నాలుగు స్తంభాలైన శాసన, కార్యనిర్వహక, న్యాయ వ్యవస్థలతోపాటు జర్నలిజం నాలుగో స్తంభంగా ఉందన్నారు. ప్రశ్నించటమే జర్నలిజం ముఖ్య ఉద్దేశమని ప్రజాస్వామ్య రాజ్యాంగ భారతదేశం ఏర్పాడే సమయంలో ఆనాటి నాయకులు తెలిపారని చరిత్ర చెబుతుందన్నారు. అదేవిధంగా కమ్యూనిస్టు పార్టీలు ఈనాడు అధికారాన్ని కోరుకోలేదని ప్రజల తరపున ప్రశ్నించటమే పార్టీ ప్రధాన అంశమన్నారు. అటువంటి సమయంలో పాలకులు అలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకు అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి వారిని ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల చట్టం (ఉప) ను ప్రయోగించి సంవత్సరాల తరబడి జైల్లో ఉంచడం ఏంటన్నారు. ప్రజా తరపున ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, వారిని ఇబ్బందులకు గురి చేయటం, ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై సిబిఐ ఈడి తదితర శాఖలను ఉపయోగించుకుని రుజువు కానీ కేసులలో సంవత్సరాల తరబడి ఉంచటం కారణంగా ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో పడే అవకాశము ఉందన్నారు. వాస్తవానికి అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచిక ఉండాలని కానీ ప్రస్తుతం దేశంలో అందుకు విరుద్ధంగా నడుస్తుందన్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో, వారి మనసులలో ప్రభుత్వంపై ఎందుకు వ్యతిరేకత ఏర్పడిందో తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంలోని నాయకులు తమకు వ్యతిరేకంగా మాట్లాడిన వారందరినీ అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి రుజువు కానీ కేసుల్లో సంవత్సరాల తరబడి జైల్లో పెట్టడం సబబు కాదన్నారూ. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి భిన్నత్వంలో ఏకత్వాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇటువంటి విషయాలపై ప్రభుత్వం జాగ్రత్త వహించి ప్రశ్నిస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయకుండా సమస్యల పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన హితవు పలికారు. అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా వంగాల కృష్ణ తో పాటు సహాయ కార్యదర్శిగా మరీదు నాగేశ్వరావు లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తూమూ రోషన్ కుమార్, బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల నాయకులు మాతంగి శ్రీనివాసరావు, తోటపల్లి ఆనందరావు, మరిది వెంకటేశ్వర్లు, మరీదు ఈశ్వరమ్మ ,బుర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.






# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బోనకల్, ప్రభాతవార్త :**



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో ఆదివారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల ముఖ్య నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను అందించారు. బోనకల్ మండలం బోనకల్ గ్రామానికి చెందిన మరీదు మోనికకు రూ. 25000, గోవిందాపురం (ఎల్ )గ్రామానికి చెందిన రాచ బంటి బ్రహ్మంకు రూ. 20000, ముష్టికుంట గ్రామానికి చెందిన దొడ్డ వెంకటేశ్వర్లు కు రూ. 32,500 మంజూరు కాగా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు, బోయినపల్లి మురళి, చింతలచెరువు లక్ష్మీనారాయణ, ఊటుకూరి బాలకృష్ణ, చిలక శివ, కొల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల బీభత్సం

- ఉప్పొంగిన డ్రైనేజీలు
- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



మండలంలో ఆదివారం వడగండ్ల వాన రావడంతో మండలం అతలాకుతలమైంది. మొన్న కురిసిన అకాల వర్షం నుండి అన్నదాతలు తేరుకోక ముందే ఆదివారం వడగండ్ల వానతో ఆందోళనతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయామని వాపోయారు మండలంలో గత రెండు రోజుల క్రితం వచ్చిన వర్షానికి మామిడి మొక్కజొన్న మిర్చి వరి తీవ్రంగా నష్టపోయి. పంటలను అధికారులు నష్ట నివారణ అంచిన వెయ్యక ముందే ఆదివారం గాలి దుమారంతో వచ్చిన వర్షానికి మామిడి చెట్ల కున్న కాయలు రాలిపోవడంతో పాటు కల్లాలలో ఆరుబోసిన మిర్చి ధాన్యం తడిసి ముద్దయని రైతులు ఆవేదన వ్యక్తం చేసినారు .. ప్రధానంగా మండల కేంద్రంలోని డ్రైనేజ్ పనులు చేపడుతున్న క్రమం లో పనులు పూర్తి కాకపోవడంతో రావి చెట్టు సెంటర్ వద్ద డ్రైనేజీలో నుండి నీళ్ల పొంగి మురళి రోడ్డుపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అధికారు ల స్పందించి డ్రైనేజ్ పనులు త్వరగా పూర్తిచేయాలని కోరుచున్నారు



వార్త



## సన్న బియ్యం పంపిణీ సంక్షేమంలో.. రాష్ట్రం

# దేశానికే ఆదర్శం



మధిర ఏప్రిల్ 13 ప్రభాతవార్త

పేదలకు సన్న బియ్యం పంపిణీ,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన మధిర మండలంలో పర్యటించారు. మండలం, మధిర మున్సిపాలిటీలో రూ.128 కోట్ల తో అండర్ గ్రౌండ్ పనులకు, రూరల్ పరిధిలో రూ 13 కోట్ల తో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే రూ.8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని తిరిగి అప్పగించారని అన్నారు. అప్పులన్నింటినీ సరి చేసుకుంటూఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇస్తామని పదేళ్లు పది సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. ఉగాది నుంచి రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు, 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. త్వరలో కొత్తగా మంజూరు చేయబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్ కార్డు దారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, చిత్తశుద్ధి,అంకిత భావాన్ని ఈ పథకం తెలియచేస్తున్నదని అన్నారు. కనీ వినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు రావడంతో పాటు ఆయా రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేసే దిశగా యోచిస్తున్నాయని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తు సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పైరాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తున్నదని తెలిపారు. గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రజలను ఆయన కోరారు. రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ కోసం రూ.21 వేల కోట్లు, రైతు భరోసా కు రూ.18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా రూ.2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం రూ. 12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని,సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 2,675 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్టు వివరించారు. నియామకాల కోసం కోరి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని యువకులు సాధించుకున్నారని ,వారి కలలు నిజం చేసే క్రమంలో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం రూ.9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు. ఈ పథకానికి గడువు ఏప్రిల్ 14 వరకు విధించామని, అనంతరం మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్ ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం 3 నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు వెల్లడించారు. నిరుద్యోగ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

**ఏడాదికి రూ.13,525 కోట్లతో..3.10 కోట్ల మందికి లబ్ధి**

**రూ.9వేల కోట్లు తో రాజీవ్ యువ వికాసం**

**జూన్ 2 నుండి రాజీవ్ యువ వికాసం అనుమతి పత్రాలు పంపిణీ**

**విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి**

# ఏజన్సీలో న(క్రి)లీలపై నిఘా

**రంగంలోకి దిగిన ఇంటిలిజెన్సీ వర్గాలు...**

**దొంగనోట్ల ముఠా పై రహస్య విచారణ**

**నిఘా వర్గాల అదుపులో అనుమానితుడు...?**

**కూపీ లాగితే డొంక కదిలే అవకాశం..**

**చీకటి వ్యపారుల గుండెల్లో గుబులు**

చర్ల , (ప్రభాతవార్త)

ఏజన్సీలో నకిలీలు గుట్టుచప్పుడు కాకుండా సర్దేస్తున్నారు.అమాయక ఆదివాసీలు వలస కూలీలే లక్షంగా ఏజన్సీ ప్రాంతంలో నకిలీ నోట్ల చలామనీ వ్యవహారంపై వార్త పత్రికలో ప్రధాన శీర్షక కథనం ప్రచురణ అయిన విషయం విదితమే....వార్త కథనానికి అనుగుణంగా ఏజన్సీలో జరుగుతున్న చీకటి దందా పై నిఘా వర్గాలు రహస్యంగా ఆరాతీస్తున్నట్లు తెలిసింది.ఈ నకిలీ నోట్ల వ్యవహారంలో ప్రత్యక్షంగా కాని పరోక్షంగా సంభందాలు ఉన్న వ్యక్తులపై నిఘాను పెంచినట్లు వినికిడి.ఇప్పటికే నోట్ల మార్పిడికి పాల్పడిన ఓ వ్యక్తిని ఇంటిలిజెన్సీ వర్గాలు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం...దేశ ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉన్న నకిలీ నోట్లపై మరింత లోతైన విచారణ చేపడితే ఇందులో ప్రమేయం ఉన్న మరికొన్ని గద్దల బాగోతం బయటపడే అవకాశం లేకపోలేదు..

ప్రతి సంవత్సరం ఏజన్సీలోని గోదావరి పరివాహక ప్రాంతంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరుణంలో దొంగనోట్ల వ్యవహారం వెలుగులోకి రావడం నిఘా వర్గాలను ఈ ప్రాంత ప్రజానికాన్ని విస్మయానికి గురిచేస్తుంది..నకిలీ నోట్ల ముఠా వ్యవసాయ సీజనల్ ఆరు నెలల కాలంలో కూలీలకు డబ్బులు చెల్లించే క్రమంలో కోట్లల్లో నగదు బదిలీ జరుగుతుంది.ఇదే అదునుగా భావించిన నకిలీ నోట్ల మార్పడికి పెద్దెత్తున తెరలేపుతున్నారు.వలస కూలీలు ఉండే రెండునెలల కాలంలో కోట్లాది రూపాయలు సర్దేస్తున్నారు..

### అసలకు...నకిలీ

దొంగనోట్ల ముఠా ప్రధానంగా బంగ్లాదేశ్ గుంటూరు రాజమండ్రి విజయవాడ ఒరిస్సా చత్తీస్‌గఢ్ ప్రాంతాల నుండి ఈ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆరోపనలు ఉన్నాయి.అసలు నోట్లు ఇరవై వేల రూపాయలు ఇస్తే లక్ష రూపాయల నకిలీ నోట్లు ఇస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.పెద్దఎత్తున సాగుతున్న వ్యవహారంలో పెద్దలుగా చెలామని అవుతున్న అనేక మంది ఈ వ్యవహారంలో ఉన్నట్లు తెలుస్తుంది. నిఘా వర్గాలు లోతైన విచారణ చేస్తే మరికొందరి బాగోతం బయటపడే అవకాశం ఉంది.

# ముల్కలపల్లిలో మరో మేడిగడ్డ ?



కాలువకి గండి పడ్డ విషయాన్ని మరచిపోరాదు.

**ట్రయల్‌రన్‌కే స్టీమ్‌క్రాస్ ధ్వంసం**

**కాలువల్లో నిరంతరం నీరు పారితే ఇంతేసంగతులా**

**నేల నానిందట-పిల్లర్ కూలిందట**

**కెనాల్ని ఎప్పుడూ పొడిగా ఉంచాలో ఏంటో**

**సాయల్‌టెస్ట్ చేశామన్నారుగా..**

**మరి ఎందుకు నేలకొరిగింది**

**ఇప్పటిదాకా ప్రజలకు తెలియకుండా దాచిపెట్టారు**

**చివరికి "అవినీతిపారుదల" గుట్టురట్టు**

**రూ.కోట్ల నిధులు గంగపాలు**



నేలకూలిన ప్యాసేజ్ పిల్లర్స్

అశ్వారావుపేట/ముల్కలపల్లి : ప్రభాతవార్త

**ముల్కలపల్లి మండల పరిధిలోని సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ సివిల్ వర్కుల డొల్లతనం మరోమారు ఆలస్యంగా బయటపడింది. పూసుగుంట-కమలాపురం పంప్‌హౌస్‌ల మధ్యన దమ్మపేట-పాల్వంచ ప్రధాన రహదారికి కేవలం కిలోమీటర్ దూరంలో 4 వప్యాకేజ్ కింద నిర్మించిన "సూపర్ ప్యాసేజ్" పిల్లర్ నేలకూలింది. బయటినుంచి వచ్చిపడే వరదల్నుంచి కెనాల్స్‌కి రక్షణ కల్పించేందుకు అవసరమైన ప్రదేశాల్లో ఈ స్టీమ్ క్రాసింగ్స్ చేపడతారు. అందులో భాగంగానే కట్టిన నాల్గుపిల్లర్లున్న ప్యాసేజ్‌లోని ఒక పిల్లర్ గంగలో కలిసింది. ఇప్పుడు దీనిపైని శ్లాబ్ కేవలం మూడుపిల్లర్ల మీదనే బలహీనంగా నిలబడి ఉన్నది. ఇది జరిగి రోజులు గడుస్తున్నా ఆదివారం మధ్యాహ్నం దాకా బయటి ప్రపంచానికి తెలియనీయకుండా దాచిపెట్టడానికి నీటిపారుదల పెద్దలు ఉక్కిరిబిక్కిరైన్నట్లు తెలిసింది. మా వార్త ప్రతినిధులకు ఉప్పందడంతో అక్కడికి వెళ్ళి పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పిల్లర్ పూర్తిగా కూలిపోయింది. తిరిగి విధ్వంసానికి మేకప్ కొట్టి సమాజాన్ని మళ్ళీ దగా చేసేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. నేలకొరిగిన పిల్లర్ తీసేసి దాని స్థానంలో కొత్త నిర్మాణం పూర్తిచేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఐతే ఇది పడిపోయి ఎన్నిరోజులైంది ? ఈవిషయాన్ని గుట్టుగా ఎందుకుంచారు ? తదనంతర పరిస్థితులేమిటి ? ఇంజనీర్లు చెబుతున్న కారణాలు ఎంతవరకూ సహేతుకంగా ఉన్నాయి ? అనే అంశాలను చర్చిద్దాం**

### నేల నానిందట-అందుకే కూలిందట

ఓ ఇంజనీర్‌ని దీనిపై ఆదివారం సాయంత్రం 4.45 గంటలకు ఫోన్‌ద్వారా వివరాలు కోరింది. కాళ్లపారాణి ఆరకముందే ఏదో అశుభం జరిగిందన్న మాదిరిగా., కట్టడానికి ఘట్టుమని ఏడాది ప్రాయమైనా నిండకముందే కాంక్రీట్ పోర్షన్ ఇలా ఎందుకు ధ్వంసమైందని ప్రశ్నిస్తే.,సార్ ఇచ్చిన సమాధానం చాలా విచిత్రంగా అమాయకంగా అనాగరికంగా ఉన్నది. బహుశా వినేవాళ్ళు వెర్రివాళ్ళని వారి అభిప్రాయమేమోగానీ "కాలువలో ఇప్పుడు కూలిన పిల్లర్ కింది నేల భాగం నానింది అందుకే అది కూలింది". ఇదీ వారిచ్చిన సమాధానం. అంటే సాగునీటి కాలువల్లోని నేల అడుగుభాగం తడవకూడదో ఏమో మరి. ఇదసలు సాధ్యమేనా. పైగా ఆయన నెపాన్ని పూర్తిగా "సాయల్ క్యారెక్టర్" మీదకి నెట్టేశారు. ఇక్కడి మట్టిస్వభావం బలహీనంగా ఉన్నదన్నారు. దీనికి ప్రభాతవార్త ఆయనకో ప్రశ్న వేసింది. అదేంటండీ.,ఇంతపెద్ద కాలువలమీద పిల్లర్లు వేసేప్పుడు "సాయల్ టెస్ట్ చేయరా" అని. "ఎందుకు చేయలేదండీ చేశాం.,ఈ పరీక్ష వల్ల అక్కడి నేల లూజ్‌గా ఉందని గ్రహించాకే గైడ్‌వాల్ కూడా కట్టాం కదండీ" అన్నారు. ఈ ఇంజనీర్లు ఇక్కడే దొరికిపోయారు. పిల్లర్ కూలిన ప్రాంతపు కింద నేల నానితే కాంక్రీట్ పోర్షన్ నిలబడదని, ఇక్కడి మట్టి స్వభావం బలహీనంగా ఉన్నదని వీళ్ళకి ముందే తెలుసనేది వాళ్లే అంగీకరించారు. అందుకనే ప్రివెంటివ్‌గా గైడ్‌వాల్ కట్టామంటున్నారు. దీన్నిబట్టి పరిశీలిస్తే ఇదేదో అనుకోకుండా జరిగిన విధ్వంసం కాదన్నమాట. టెక్నికల్‌గా అన్ని జాగ్రత్తలూ తీసుకునే నిర్మాణం చేపట్టారనేది వారి మాటల్లోనే తేలిపోయింది. అందువల్ల నిరా ్మణమే లోపభూయిష్టమని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. నాణ్యతకి పూర్తిగా నీళ్ళొదిలేశారు. మేం ఏనాటినుంచో చెబుతున్నాం. అడవుల్లో అడ్డగోలు నిర్మాణాలు సాగిస్తూ దగా చేస్తున్నారని, గోదావరి ఇసుకకి బదులు పనికిమాలిన సరుకు ఎవడేని పనికానిచ్చేస్తున్నారని వీలుచిక్కినప్పుడల్లా ఆధారాలతో వెల్లడిస్తున్నాం. మారుమూల ఎవడు చూస్తాడులే అనే ధీమాతో వీళ్ళు వీళ్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ అవినీతిపై వరుసకథనాలను అందించడం జరుగుతుంది.

### ట్రయల్‌కే నేలకూలితే మరి భవిష్యత్తేంటి ?

ఈమధ్యన 10రోజుల క్రితం ట్రయల్‌రన్ వేసిన సందర్భంలో ఈ సూపర్‌ప్యాసేజ్ పిల్లర్ కూలిందని ఓ ఇంజనీర్ శెలవిచ్చారు. ట్రయల్‌రన్ అంటే గంటో రెండు గంటలో ఉంటుంది. లేదా ఐదారుగంటలనుకుందాం పోనీ. మరి ఈ కొద్దిపాటి సమయపు ప్రవాహానికే ఇలా కూలిపోతే., మరి రేపు నిరంతరం ఈ కాలువల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. అప్పుడు ఇంకెన్ని కూలిపోతాయో., ఇంకెంత విధ్వంసం జరుగుతుందో అనే అనుమానాలు రాకుండా ఉంటాయా? ఇది నిజం కూడా. పైగా ఇప్పుడు ఏదైతే పిల్లర్ నేలకొరిగిందో అక్కడి కిందినేల భాగం బలహీనంగా ఉందని అన్నారు కదా., మరి తత్తిమా 3 పిల్లర్ల భవిష్యత్తేంటో ఇంజనీర్లు బయటికొచ్చి చెప్పాలి. వీటికేం ప్రమాదం లేదని భరోసా ఇవ్వాలి. అంతే కదా మరి. ఇదే విధంగా కాలువ పొడుగూతా నాణ్యత ఏవిధంగా ఉంటుందో ఏంటో అంతా గందరగోళం. పోయిన వర్షాకాల వరదల్లో పాల్వంచ-ముల్కలపల్లి మండలాల మధ్యన ఇదే కాలువకి గండి పడ్డ విషయాన్ని మరచిపోరాదు.

### కూలిన పిల్లర్ లేపితే శ్లాబ్‌కి బలమొస్తుందా ?

కూలిన పిల్లర్ స్థానంలో మరో కొత్తదాన్ని నిర్మించి దీన్ని శ్లాబుకి అనుసంధానం చేసేందుకు నీటిపారుదల అవస్థలు పడుతున్నది. మంత్రి తుమ్మల చేతులమీదుగా ట్రయల్‌రన్ జరిగి చాలా రోజులైంది. మరి వీళ్ళేమో 10 రోజుల క్రితం అంటున్నారు. మంత్రి ట్రయల్‌వేసి వెళ్ళిన తర్వాత తిరిగి ఇరిగేషన్ ఇంజనీర్లేమైనా మళ్ళీ ట్రయల్ చూసుకున్నారో ఏమో తెలియదు గానీ.,పిల్లర్ కూలిన తర్వాత కూడా ఇరిగేషన్ విభాగం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలున్నాయి. తాపీగా కొత్త పిల్లర్ నిర్మాణానికి రిలాక్స్‌గా నత్తనడకన పనులు నడుస్తున్నాయి. పైన శ్లాబు ఉండిపోయింది. దానికింది పిల్లర్ నేలకొరిగింది. మరి దీని స్థానంలో పిల్లర్‌ని లేపితే పైనున్న శ్లాబుకి అతుక్కుంటుందా అనేది మరో సందేహం. ఇంజనీర్లదేముంది ఏదో మమ అనిపించి, మరమ్మతు చేశామని చేతులు దులిపేసుకు పోతారు. ఆ అతుకు కలవకుండా మళ్ళీ ఏదేని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు. ఇదే విషయాన్ని ఓ అధికారి వద్ద ప్రస్తావిస్తే " ఏముందండీ తీసి మళ్ళీ వేస్తారు" అంటూ చాలా తేలిగ్గా సమాధానం చెప్పారంటే వీళ్ళని ఏమనాలి. ఇక దీని బ్రతుకు ఇంతేనా అనే బాధ కలుగుతుంది. 2024 చివర్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ప్రస్తుత ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నమాటలు ఇప్పటికీ మార్మోగుతున్నాయి. సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో అప్పటికే రూ.7500 కోట్లు దిగమింగేశారని ఆయన స్వయంగా పత్రికాముఖంగానే ఆరోపించలేదా. ఇదిగో ఇందుకే ఇక్కడ అవినీతి జరిగిందనేది ఖచ్చితం. సంబంధిత ఇంజనీర్లు తాజా విధ్వంసానికి ఎన్ని సాకులు చెప్పాలని తంటాలు పడ్డా.,వారి వాదన నిలబడదు. ఎన్ని వివరణలిచ్చుకున్నా కాకమ్మకబుర్లుగానే మిగిలిపోతాయి.

### కూలినా మళ్ళీ నిలబెడతాం : ఈఈ అర్జున్

ఈ నాసిరకం నిర్మాణాలపై ముందుగా ఛీఫ్‌ఇంజనీర్ శ్రీనివాసరెడ్డిని పలుకరించే ప్రయత్నం చేయగా ఆయన వాట్సాప్‌లో స్పందించారు. తాను అమెరికాలో ఉన్నానని, అయినా అసలేం జరిగిందో తెలుసుకుంటానని మెసేజ్ పెట్టారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఈఈ అర్జున్ తో ప్రభాతవార్త మాట్లాడినప్పుడు ఆయన కొన్ని విషయాలు చెప్పారు. కూలిపోయిన మాట నిజమని, అయినా మొక్కవోని దీక్షతో తిరిగి దాన్ని నిలబెడతామన్నారు. అందుకోసం యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేశామని, ఈ ఖర్చంతా కా ంట్రాక్టరే భరించాల్సి ఉంటుందని, అయినా ఇంకా ఫైనల్ కాలేదని ఆయన పేర్కొన్నారు. ఎర్త్‌నానడం వల్ల ఇలాంటివి సహజమని కూడా సాంకేతిక అంశాన్ని ప్రస్తావించారు.

**పేదరికం నెపంతో కవల్ని ఇతరుల ఒడికి చేర్చినట్లు అనుమానాలు..?**

**పది రోజులుగా ఆచూకీ పై సందిగ్ధత**

**సమాచారం ఉన్నా విచారణ లో నిర్లిప్తంగా అధికారులు...**

# ఆడ శిశువుల జాడేదీ?

చింతకాని ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఇప్పటికే ఇరువురు ఆడపిల్లలు ఉండగా కొడుకు కోసం తపించిన ఆ తల్లిదండ్రులకు భగవంతుడు మరోసారి కవలల రూపంలో ఆడపిల్లలను ఇచ్చాడు... పేదరికం తో పాటు ఆర్థిక భారం కవలల పట్ల ప్రేమ ఉన్నా పెంచడం భారం అన్న ఆలోచనతో మమకారాన్ని చంపుకున్నారు... తన పొత్తిళ్లలో పెరగాల్సిన ఆ చిన్నారి తల్లులను మనసు చంపుకొని మరో తల్లుల ఒడికి చేర్చడం ఆ తల్లిదండ్రులు చేశారా చేయించారనేది అప్రస్తుతం... ఆ పిల్లలు కనిపించడం లేదన్న విషయం ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారింది.. పది రోజుల క్రితం జరిగినట్టు తెలుస్తున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసినా, అధికారుల దృష్టికి తెలిసి నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారన్న ఆక్షేపణలు వినవస్తుండడం కొసమెరుపు.

విశ్వసనీయ సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే.... చింతకానిమండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీలో కుటుంబం నివాసం ఉంటున్నది. నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి ఇరువురు ఆడపిల్లలు ఉన్నారు. వంశోద్ధారకుడి కోసం తపించిన ఆ తల్లిదండ్రుల ఆశలను భగవంతుడు అడియాశలు చేసాడు. గత నెల 31వ తేదీన ఆ తల్లి ఇరువురు ఆడ కవల పిల్లలకు ఖమ్మం లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో జన్మనిచ్చింది. ఈ సమాచారం కాలనీ తోపాటు స్థానికులకు బంధు వులకు తెలిసి కొందరు సంతోషించగా మరికొందరు వారి ఆర్థిక పరిస్థితికి తోడు భగవంతుడు మరో పరీక్ష పెట్టాడంటూ అనుకోవడం జరిగింది.





ఇదిలా ఉండగా, కవల పిల్లలను ప్రసవించిన తల్లి ఆ అవిభాజ్య పిల్లలను ఆసుపత్రిలో వదిలేసిందా లేక తమ ఆర్థిక పరిస్థితిని ప్రశ్నించుకొని మరో తల్లిదండ్రుల ఒడిలోకి చేర్చిందా అనేది తెలియ రాలేదు. అయితే పిల్లలు లేకుండానే రైల్వే కాలనీలోని ఇంటికి వచ్చిన బాలింతరాలైన తల్లిని పిల్లలను పరీక్షించి అవసరమైన వైద్య సేవలు అందించేందుకు వచ్చిన అంగన్ వాడి ,ఆశా కార్యకర్తలకు శిశువులు కనిపించకపోవడంతో ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించడంతో తల్లిదండ్రులు మహారాష్ట్రలో మా బంధువులు దగ్గరకు వెళ్లారని, మరో సారి హైదరాబాదులో ఉన్నారని తల్లిదండ్రులు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పిల్లలు విక్రయించబడ్డారన్న నిర్ణయానికి వారు రావడం జరిగినట్లు సమాచారం. దీంతో పిల్లలవిక్రయం చట్టరీత్యా నేరం అన్న ఆలోచన మేరకు తల్లిదండ్రులను వారి ఆర్థిక పరిస్థితిని ప్రశ్నించకుండానే పిల్లలను పెంచుకునే స్థోమత లేకపోతే ప్రభుత్వ ప్రోత్సాహంతో వారికి ఉజ్వల భవిష్యత్తును అందించవచ్చునని వివరించడం జరిగిన క్రమంలో గట్టిగా ప్రశ్నించగా, ఆ తల్లిదండ్రులు అధికారులపై తిరగబడ్డ పరిస్థితులు కూడా వెలుగు చూసినట్లు తెలిసింది. వీరు పొంతన లేని సమాధానాలు చెప్తూ తప్పించుకుంటున్నారని నిర్ణయానికి వచ్చిన అధికారులు ఈ విషయం బయటికి పొక్కకుండా వ్యవహరిస్తున్న వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పిల్లలను తీసుకురావాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని చెప్పడం జరిగినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండేటముతో పోషించలేక కవల శిశువులను వేరే ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నట్లు తెలిసిన విశ్వసినీయ సమాచారంతో ఐసిడిఎస్ అధికారిని ఆధ్వర్యంలో విచారణ చేసి గట్టిగా నిలదీసి అడిగితే రెండు రోజులలో తీసుకొస్తామని హామీ పత్రం రాసి ఇచ్చారని సమాచారం. ఇది ఇలా ఉండగా కవల పిల్లలకు జన్మనిచ్చిన మరుసటి రోజే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్లో ఇద్దరు ఆడపిల్లల్ని మరో ఆసుపత్రిలో పనిచేసే ఓ మహిళ ఉద్యోగిని ద్వారా పిల్లలు లేని ఇరువురు వేరువేరు తల్లిదండ్రులకు ఇవ్వడం ద్వారా పరోక్షంగా ఆర్థిక ప్రయోజనాన్ని పొందినట్లు గ్రామంలో చర్చోపనయంగా మారింది. కాగా, కవల పిల్లల విషయంలో కనిపించకుండా పోయిన విషయం వెలుగు చూసిన తర్వాత అధికారులు చైల్డ్ అడప్షన్ చట్టాన్ని పక్కకు పెట్టికొంత నిరక్ష ్యంగా నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆ పసికందులు ఎక్కడున్నారనే విషయాన్ని తేల్చాలని, చట్ట పరిధి లో వారి సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## కామేపల్లిలో సాంప్రదాయ బద్ధంగా మట్టల ఆదివారం పండుగ

### - ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవులు

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



కామేపల్లిలో మట్టల ఆదివారం పండుగను క్రైస్తవ సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. ఉపవాస దినాలలో గుడ్ ఫ్రైడే రాకను పురస్కరిం చుకొని పండుగను జరుపుకు న్నారు.స్థానిక ఆర్సీ ఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు. మానుకొమ్మలతో గ్రామ పురవీధుల్లో, చర్చి చుట్టూ ప్రదక్షిణాలు కూడా చేశారు. మట్టల ఆదివారం విశిష్టతను కారేపల్లి విచారణ గురువులు ఫాదర్ వినయ్ సారథ్యంలో బ్రదర్ కార్తీక్ వివరించి జీసస్ సందేశాన్ని ఈ సందర్భంగా వివరించి క్రైస్తవ సోదరులను చైతన్య పరిచారు.లోక రక్షకుడై న ఏసుక్రీస్తు సందేశానికి అను గుణంగా సత్ప్రవర్తనతో క్రైస్తవ సోదరులు నడుచుకో వాలని కోరారు.ఈ పండుగలో పంతులు శీలపాక వీరభద్రం,శీ లపాక శేషయ్య,శీలపాక మహే ష్,మార్కపూడి రాంబాబు,బు ట్టి గోపి, బుట్టి ప్రభాకర్, పిడమ ర్తి ఉపేంద్రమ్మ,ఎస్.సత్యవ తి,మాగంటి నాగమణి,శీలపాక మాధవి,సునీత, అచ్చమ్మ, తేలూరి కురవమ్మ, సైదమ్మ, కురం రాంబాయమ్మ, మేదర లక్ష్మీ, దొడ్డిగర్ల ఆరోగ్యం, చిప్ప లపల్లి మంగతాయి, నాగలక్ష్మి, కీర్తి, ప్రియాంక, నిరీష, ప్రనూష, స్వరూప, మానస, ప్రమీల,వీర మ్మ,చిప్పలపల్లి బన్నీ తదితరు లు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రైసైకిల్ వితరణ

### - దివ్యాంగులకు ఆత్మస్థైర్యం కల్గిస్తున్న చేతన ఫౌండేషన్

కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



సింగరేణి మండలం గాదెపాడు చెందిన దివ్యాంగుడికి బానోత్ సంతు కు చేతన ఫౌండేషన్ మూడు చక్రాల బండి(ట్రైసైకిల్)ను ఆదివారం అందజేసింది. ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ దొడ్డ సీతారామయ్య ట్రైసైకిల్ ను సంతు కు అందజేశారు. ఈసందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ దివ్యాంగుల ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండేందుకు అవసరమైన ఉపకరణాలను అందించడం చేతన ఫౌండేషన్ ముఖ్య లక్ష్యాలలో ఒకటన్నారు. ఇప్పటివరకు ఫౌండేషన్ అనేకమందికి ట్రై సైకిళ్ళు, వీల్ చైర్లు, కృత్రిమ పాదాలు పంపిణీ చేసిందన్నారు. దివ్యాంగులకు ఆత్మస్థైర్యం కల్గిస్తూ ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చంద్రకాని నవీన్, షేక్ రషీద్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - మండల ప్రధాన కార్యదర్శి జర్పల క్రిష్ణ నాయక్

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :

గావ్ చలో ఘర్ చలో కార్యక్రమం లో భాగంగా కామేపల్లి మండలం జోగ్గూడెం లో బిజెపి మండల అధ్యక్షులు జర్పల రామారావు అధ్యక్షత నమండల ప్రధాన కార్యదర్శి జర్పల క్రిష్ణ నాయక్ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆదివారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం క్రిష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ప్రజల అభివృద్ధి సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బిజెపి పార్టీ శ్రేణులు, యువజనులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్నో ఇబ్బందుల్లో ఆదర్శనగర్ వాసులు

### -సీపీఎం మణుగూరు మండల కమిటీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13 :



ఎన్నో రకాల ఇబ్బందులులో ఆదర్శనగర్, మామిడచెట్ల గుంపు వాసులు ఉన్నారని సీపీఎం మణుగూరు మండల కమిటీ నాకులు అన్నారు. ఆ గ్రామాల్లో ఆదివారం వారు పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచి నీళ్లు, మరుగుదొడ్లు లేవన్నారు. వర్షం వస్తే వరద నీరు ఇంట్లోకి వస్తున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందన్నారు. ఎన్నో రకాల సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సమస్యలు పర్కిరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, హేమంతరావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య సేవలు చిరస్మరణీయం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13 :



పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య ప్రకృతి మాతకు చేసిన సేవలు చిరస్మరణీయమని మణుగూరు బౌద్ధ అభిమాని అంగోత్ మంగీలాల్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలల్లో నిర్వహించిన వనజీవి రామయ్య సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సందేశమే రామయ్య జీవనవిధానమని, ఆయన బ్రతికినంత కాలం పర్యావరణానికి సేవచేస్తూ జీవించారన్నారు. తొలుత వనజీవి రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం, ఆందోళనలో రైతన్నలు

పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 13:

గత మూడు రోజుల నుంచి వాతావరణం లో మార్పులతో మండల వ్యాప్తంగా పలుచోట్ల పడుతున్న అకాల వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను వర్షం బారిన పడకుండా కాపాడుకోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.మెట్ట పైరుకి పెద్దగా నష్టం లేకపోయినప్పటికీ, వరి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం, రాళ్లవాన సైతం పడడంతో రైతన్నలు పొలంలో ఇంకా కోత కోయాల్సిన పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.అప్పులు తెచ్చి పంట పండించి ఫలితం పొందే సమయంలో అకాల వర్షాలు,రాళ్ల వాన పడి పొలంలో పంట రాలిపోవడం,మరోపక్క కళ్లల్లో ఆరబెట్టిన ధాన్యం ఎక్కడ తడిసిపోతుందని భయంతో దినదినగండంగా రైతులు గడుపుతున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 50 వరి ధాన్యం కోత జరిగింది.ఇంకా సగం పంట పొలాల్లో కోతకు సిద్ధంగా ఉంది ఇలాంటి సమయంలో అకాల వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి.






## మణుగూరు ఏరియాలో పని వేళలు మార్చాలి

### -యాజమాన్యం సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం

### -సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్( ఐఎన్‌టీయూసీ) ఏరియా అధ్యక్షులు వెలగపల్లి జాన్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్( ఐఎన్‌టీయూసీ) ఏరియా అధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులోని ఆ యూనియన్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల కల్లా 45 సెంటీగ్రేడ్ల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, ముఖ్యంగా ప్రైవేట్ కార్మికులకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. ప్రత్యేకంగా కార్మికుల పని వేళల్లో వడ దెబ్బ తగలకుండా వేసవి జాగ్రత్తలు చేపట్టాలని, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. యాజమాన్యం ఏరియాలో ప్రైవేట్ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం పర్మినెంట్ కార్మికులతోపాటు ఓబీ కంపెనీలో పని చేసే కార్మికులకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మజ్జిక ప్యాకెట్లు అందజేయాలని అన్నారు. ప్రతి గనిలో ప్రమాదాల నివారణకు దుమ్ము, దూళి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని ఆయన తెలిపారు.

## అపూర్వ సమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 13 :



మణుగూరు ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పైవెల్ కాలనీ బ్రాంచి 2003 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని రథంగుట్ట వెన్నెల జలపాతం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. అందరూ ఒక్క దగ్గర కలుసుకుని విద్యాభ్యాసం చేసే రోజులలో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, ఖాదర్, యాకూబ్, లెనిన్, సురేష్, రామారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి

## -శ్రీరామనవమిని తలపించిన భక్తజన సందోహం
## -రామనామంతో మారుమ్రోగిన భద్రాద్రి
## -నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం
## -అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

### -భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని దేవస్థాన అధికారులు భక్తులు మజ్జిగ పంపిణీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.





## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ నీ ఇల్లెందు డిఎస్పి చంద్రబాబు ఆవిష్కరించారు. వేసవి కావడంతో అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ వారోత్సవాల్లో అవగాహన కల్పించినునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, అగ్నిమాపక అధికారి ఎం నవీన్, ఎస్ ఐ డి సందీప్ కుమార్ పాల్గొన్నారు



## గాంధీపురం రైల్వే గేట్ పరిశీలించిన ఎంపీ

కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



ఇల్లందు ఖమ్మం రహదారి మార్గంలో గాంధీ పురం స్టేషన్ వద్ద తరచుగా గేటు మూసి వేయడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం ఆదివారం పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి వెళ్ళుతూ.. మార్గమధ్యంలో గల గాంధీపురం వద్ద రైల్వే గేట్ ప్రాంతాన్ని పరిశీలించారు. వాహనదారులు ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే సిబ్బందితో గేట్ సమస్య గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైల్వే గేట్ తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఈ మార్గంలో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టేలా వారితో సంప్రదిస్తానని అన్నారు. సంబంధిత రైల్వే శాఖ మంత్రితో ఈ విషయమై ప్రస్తావించనున్నట్లు తెలిపారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సింగరేణిలో నూతన ఏర్పాటు చేసిన చేపట్టాలి: సిఐటియు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణిలో నూతన గనులైన నవికే7 ఓసి, సత్తుపల్లి ఓసి3, పూసపల్లి, కోయ గూడెం పిట్ 3 ప్రాజెక్టు లకు పూర్తి స్థాయి అనుమతులు వెంటనే తేవాలని, సింగరేణి సంస్థ ద్వారానే బొగ్గు వెలికి తీయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. ఆదివారం జె కె 5 ఓపెన్ కాస్ట్ పిట్ మీటింగ్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఇల్లందు బ్రాంచి అధ్యక్షులు షేక్ సిరాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది. సింగరేణి నూతన ప్రాజెక్టుల ఏర్పాటుకు వేగిరం పెంచాలన్నారు. సింగరేణి ఖాళీ స్థలాలను కాజేయటానికి అనేక ప్రయత్నాలు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇల్లందు సింగరేణి స్థలాలను ఇక్కడ ఉన్న సింగరేణి కార్మికులకు ఇచ్చి సొంతింటి కల నెరవేర్చాలని అన్నారు. కోయగూడెం ఓసి త్రీ బ్లాకు 1/70 యాక్ట్ లో ఉన్నందున కేవలం ట్రైబల్ సొసైటీలు లేదా, ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి చేపట్టడానికి మాత్రమే అవకాశం ఉందన్నారు. కోర్టులో కూడా కేసు ఉన్నందున అట్టి బ్లాక్ కు ఉన్న ఆటంకాలు తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నట్టుగా పేర్కొన్నారు. చట్ట ప్రకారం బ్లాకు మనకే వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఆయా బ్లాకుల ను సింగరేణికి వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ బ్రాంచి కార్యదర్శి ఎం డి అబ్బాస్, యూనియన్ రాష్ట్ర నాయకులు రఘు ,రామ్ భరోస్,మోహన్,కిరణ్,సురేష్,రాజామొగిలి, సోమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ధరఖాస్తూ గడువును పెంచాలి

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:

సర్వర్ డౌన్, వరుస సెలవులతో రాజీవ్ యువశక్తి పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సగం మంది దరఖాస్తులు చేసుకోలేకపోయారని సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాజు యువశక్తి వికాసం అవకాశం కల్పించడం హర్షనీయమైనప్పటికీ చాలామంది చేసుకోలేకపోయారని ప్రభుత్వం గడువును పెంచాలని కోరారు. గత కొన్ని రోజులుగా రాజీవ్ యువశక్తి ఓబిఎంఎస్ వెబ్ సైట్లు లలో సాంకేతిక సమస్యతో అనేక మంది దరఖాస్తు చేసుకోకుండానే ఆన్ లైన్ సెంటర్ లకు వచ్చి వెనుదిరిగిపోతున్నారని దీనికి తోడు వరుసగా ప్రభుత్వ సెలవులు రావడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వరుసగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కావడంతో రెవెన్యూ నుంచి పొందాల్సిన ధృవీకరణ పత్రాలను దరఖాస్తుదారులు పొందలేకపోవడంతో దరఖాస్తుదారులు గడువు తేదీ దగ్గర పడుతున్న కొద్ది ఆందోళన చెందుతున్నారని అన్నారు. గడువు తేదీని పొడిగించాలని, రేషన్ కార్డు లేని వారికి ఆదాయ ధృవీకరణ పత్రాన్ని పరిగణ లోకి తీసుకోవాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

దమ్మపేట, ఏజెన్సీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



ఈనెల 15వ తేదీన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి దొడ్డ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ కు సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, పార్కలగండి దగ్గర మెచ్చ నాగేశ్వరావు తోటలో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావులు పాల్గొననున్నారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మండలల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావలసిందిగా దొడ్డ రమేష్ తెలిపారు.

## కార్మిక హక్కుల పరిరక్షణే ఏఐటియుసి ధ్యేయం

- గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి..
- సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలి....
- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి.....
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సింగు నరసింహారావు..

కల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల రక్షణ కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే అని, ఏఐటియసి ని బలోపేతం ద్వారా కార్మిక హక్కులు కాపాడుకోవాలని తెలంగాణ ఏఐటి యుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సత్తుపల్లి నియోజకవర్గస్థాయి సమావేశం మాగంటి రాజశేఖర్ అధ్యక్షతన కల్లూరు రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ సింగు నరసింహారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరిచేస్తున్నారని, వారికి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిరంతరం పెరుగుతున్ననిత్యవసర సరుకులు ధరలతో వారికి వచ్చే జీతం అరాకొరగా ఉందని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు పోరాడాలని కార్మిక హక్కులు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న మోడీ కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులు ఐక్యంగా ఉండి పాల్గొన్న కాలంలో సమస్యల పోరాటానికి సిద్ధం కావాలని, కార్మికులకు ఏఐటియూసి అండగా ఉంటుందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల మల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి దామాల్ దయాకర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాగంటి రాజశేఖర్, మట్టూరు శేషయ్య, మల్లేష్ నాగ శేషు, వెంకటేశ్వరావు, పరిగడుపు రమేష్, అశోక్, ధనరాజ్, పరిగెల బసవయ్య, సులేమాన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## తుమ్మలను కలిసిన ఆంధ్రా రైతులు



దమ్మపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదివారం మండలంలోని గండుగులపల్లిలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఐదు జోన్‌ల పామాయిల్ రైతులు కలుసుకున్నారు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో ఐదుజోన్‌ల పామాయిల్ గెలల క్రషింగ్‌కు అనుమతి ఇచ్చినందుకు గాను ఆంధ్రా రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తుమ్మలకు బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఆంధ్రా పామాయిల్ ఫ్రూట్ ఫ్యాక్టరీలో క్రషింగ్ చేసి తెలంగాణ ఓఆర్ఆర్‌తో సమానంగా ఉందని నిర్ధారించడంతో ఐదు జోన్‌ల పామాయిల్ రైతులకు లాభం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వామివార్లు, ముత్యాలమ్మ అమ్మవారు, బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ప్రతిష్ఠావేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకి గ్రామస్థులు, ఆలయ కమిటి మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పురోహితులచేత వేద ఆశీర్వచనాలు అందించి సాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే జారె స్వామివార్లను దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వారం రోజులు విద్యుత్ అంతరాయం

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

మండలంలోని కావిడగుండ్ల నూతన 33/11కెవి సబ్‌స్టేషన్ నిర్మాణంలో భాగంగా ఆ ప్రాంతంలో వారం రోజుల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కావిడగుండ్ల సబ్‌స్టేషన్ నిర్మాణంలో భాగంగా చెన్నాపురం నందు 33కెవి పనులు జరుగుతున్నాయని ఈక్రమంలో మండలంలోని చెన్నాపురం, కావిడగుండ్ల, కన్నాయిగూడెం, గోపన్నగూడెం, కొత్త కావిడగుండ్ల, కంట్లం గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12.30 వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.




## జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌పై అవగాహన

- పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట/అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంపై అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో, గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పేద ప్రజల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని, ప్రభుత్వం అందించే ప్రతీ పథకం గ్రామ స్థాయికి చేరవేయడానికి కాంగ్రెస్ నాయకులు విశేషంగా కృషిచేయాలన్నారు. గ్రామ స్థాయి, మండల స్థాయిలలో వర్గ విభేదాలు లేకుండా మనమంతా ఒక్కటిగా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు. పార్టీ పటిష్టంగా ఉంటే కష్టపడే ప్రతీ ఒక్కరికి పదవులు వాటంతట అవే వస్తాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించాలని ఆ దిశగా కృషిచేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి భారత రాజ్యాంగాన్ని వారి స్వలాభం కోసం మార్చాలని చూస్తున్నాయని అదే విధంగా స్వాతంత్ర్య సమరయోధులను అవమాన పరుస్తున్నారని ముఖ్యంగా ఇంతగొప్ప రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్‌ని కించపరిచే విధంగా అవలంభిసు ఒదన్నారు. దేశ ప్రజలకు నష్టం జరిగే అటువంటి ప్రజావ్యతిరేక విధానాలను ప్రశి ్నంచాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణపై నాయకులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా సోమవారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు క్యాంప్ కార్యాలయ ఇంచార్జి ఓ ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో జరిగే జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. అదే విధంగా ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన రూ.3.94కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని కావున కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


# ప్రమాదకరంగా మారిన రహదారి ప్రక్కన బండ రాళ్లు

## - పట్టించుకోని పంచాయతీ రాజ్ శాఖ

**కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం రొట్టె మాకు రేవు గ్రామాల మధ్య గల బిటి రహదారి మార్గంలో చీమల వారి గూడెం గోవింద్ తండ గ్రామాల వద్ద రహదారి ప్రక్కన గల బండ రాళ్లు ప్రమాదకరంగా మారాయి. అసలే ఈ బీటీ మార్గం కంకరలేచి లోతైన గుంటలతో ప్రయాణించడానికి వీలు లేకుండా పోయింది. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆ రాళ్ళను తొలగించే ప్రక్రియ పంచాయతీరాజ్ శాఖ చర్యలు చేపట్టకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు స్పందించే బదులు ముందస్తు చర్యలు తీసుకుంటే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోగల ఈ





రహదారి మార్గం ప్రతినిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. అయితే ఈ మార్గం ప్రక్కన పెద్ద బండి రాళ్లు రహదారి ప్రక్కనే ఉండటం వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాలు జాగ్రత్త లేకపోతే ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడింది ఇటీవల కాలంలో ఈ మార్గం వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ అధికారులకు పలువురు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది ఈ విషయమై పి ఆర్ ఏ ఈ రాజశేఖర్ ను వివరణ అడగ్గా మెయింటెనెన్స్ పనుల కింద నిధులు మంజూరు అయ్యాయని టెండర్లు పిలుస్తున్నామని త్వరలోనే బండరాళ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి బండరాళ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఒకటి కాదు.. రెండు కాదు.. ఐదు ఉద్యోగాలు సాధించిన జ్యోతి శిరీషకు ఘన సన్మానం

**తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఐదు ఉద్యోగాలు సాధించి అందులో గ్రూప్ 1 ఉద్యోగం కూడా సాధించడంతో మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. గ్రామానికి చెందిన జంగం పౌలు, శారమ్మల పెద్ద కుమార్తె జంగం జ్యోతి శిరీష పేదరికాన్ని జయించడంతో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ విద్యనే నమ్ముకుని, తల్లిదండ్రుల శ్రమను గుర్తించి తాను ఎలాగైన ప్రయోజకురాలు కావాలని అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి, ఐదు ఉద్యోగాలు సాధించి మిట్టపల్లికే వన్నె తెచ్చింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో పాటు శిరీషను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతి శిరీషను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఉన్నత చదువులు చదివి, విద్య నేర్పిన గురువులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండ జాను, గుత్తికొండ శ్యామ్, బూర్గు అల్ఫాన్స్,



పానెం కిరణ్, అంబడపూడి శ్రీను, జెల్ది వెంకటేష్, జినుగు సోమశేఖర్, కందుల వెంకటి, కనపర్తి చిన్నప్ప, వేల్పుల కృష్ణ, అంబడపూడి కాటయ్య, జినుగు కృష్ణ, గుత్తికొండ బాలజేసు, జెత్తి ప్రేమ్‌చంద్, పానెం దేవదాసు, పానెం పుల్లయ్య, బూరుగు కృష్ణ, మీర్జా బాను తదితరులున్నారు.

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

## - కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బద్రు నాయక్

**కారేపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని మరొకసారి పొడిగించాలని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ అన్నారు వరుసగా శని ఆది సోమవారాలు సెలవులు కావడం వల్ల సైట్ ఓపెన్ కాకుండా ఇబ్బందులు పెడుతున్న దృశ్య అనేక రోజులుగా . యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడం ఇబ్బందిగా మారిందన్నారు. దీనికి తోడు ఎమ్మార్వో ఆఫీస్ లో దాదాపు 6 వేలకు పైగా ఇన్కమ్ ఇతర సర్టిఫికెట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. అదేవిధంగా వెబ్సైటు మొరాయించటం వల్ల అతి కొద్ది మందికి మాత్రమే అవకాశం దొరుకుతుంది. ఈ సేవ కేంద్రాలు తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు పడి కాపులు కాస్తున్నారని ఆయన అన్నారు. ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకున్న అవకాశాన్ని కల్పించాలని కోరారు రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు ఉన్నారు. ఆఫ్లైన్లో దరఖాస్తులు ఇచ్చే అవకాశాన్ని కల్పించలని కోరారు. ప్రభుత్వ స్పందించి తేదీని పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కామేపల్లిలో క్రైస్తవుల ప్రదర్శన

## - చర్చిలలో ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్ధనలు

**కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**



కామేపల్లిలో క్రైస్తవ సోద రులు మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని మ్రాను కొ మ్మలను చేతబట్టి గ్రామ పురవీ ధుల్లో సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో ప్రదర్శన నిర్వ హించారు. సీఎస్ఐ చర్చి ఫా స్టర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో సంఘస్తులు, క్రైస్తవ సోదరు లు ఉపవాసాలు ఉండి గుడ్ ఫ్రైడే రాకను పురస్కరించు కొని ప్రదర్శన నిర్వహించారు. జీసస్ గీతాలను ఆలపించారు. చర్చి పాస్టర్ మట్టల ఆదివారం ప్రాధాన్యతను వివరించారు. క్రీస్తు సందేశానిచ్చారు. జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఈ ప్రదర్శనలో సంఘస్తులు అంతోటి అచ్చయ్య, దోమల బాలశౌ రి, సరస్వతి, ఏనూటి లత, ర మేష్ ఏర్పుల కృపాకర్, ఎన్న మాల సుశీల, బియ్యని జీవర త్నం, ఏర్పుల పద్మ, యన్నమా ల దానియల్, ఏర్పుల యేసు, చందు, గండమాల స్రవంతి, రాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జోగ్గూడెం హోలీ ప్రేయర్ చర్చిలో చర్చి ఫాస్టర్ వి. జాన్సన్ ఆధ్వర్యంలో కూడా మట్టల ఆదివారం పండుగను సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. గ్రామ పురవీధుల్లో మ్రా ను కొమ్మలతో ప్రదర్శన నిర్వహించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తల్లాడలో మట్టా ఆదివారం ప్రార్ధనలు

**తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**



మట్టల ఆదివారం ప్రార్ధనలో భాగంగా తల్లాడ సిఎస్ఐ పరితోమా దేవాలయం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి డికెన్ కనకరాజు పాస్టర్, సంఘ విశ్వాసులు దామవరపు బాబు, మణి, శాంతకుమారి, రత్నాకర్, ప్రమీల, వేణి, ఉమ, సంతోషమ్మ, లూర్దుమ్మ, సాలి ఉపేందర్, రిషి తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో అన్నదాన కార్యక్రమం

**తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం రెండవ రోజు జాతర కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ కనమతరెడ్డి నరసింహారెడ్డి, నీరజాదేవి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు వరంగల్ జిల్లా సంకేసా గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ కనమతరెడ్డి యుగంధర్, రెడ్డి రుక్మిణిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఇలవెల్పులైన అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్ది రావమ్మల జాతర సందర్భంగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు అన్నదానాన్ని అందించే అదృష్టం కల్పించిన జాతర కమిటి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మారెళ్ల దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు, దిరిశాల వెంకటయ్య, నున్నా వెంకటేశ్వర్లు, గోస వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

**కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**


కామేప ల్లి మండలం పింజరమడుగు ఎస్సీ కాల నీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకొని సోమవారం ఉదయం 10 గంట లకు నూతన విగ్రహాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చ ర్ రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గో పాల్ రెడ్డి ఆవిష్కరిస్తారని మండల కాంగ్రె స్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆది వారం తెలిపారు. మండల కాంగ్రెస్ నాయ కులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్ర తినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అ నుబంధ సంఘాల నాయకులు, యువజ న నాయకులు, మహిళా నాయకులు, కా ర్యకర్తలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభి మానులు, సిపిఎం, సిపిఐ, టిడిపి నాయ కులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని ఆయన కోరారు.

# ఫారెస్ట్ రీసెర్చ్ కాలేజీకి" పద్మశ్రీ వనజీవి" పేరు పెట్టాలి...

**- రాష్ట్ర కుమ్మర సంఘం సీఎంకు వినతి...**

సత్తుపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త :

ప్రకృతి ప్రేమికుడు పర్యావరణ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి దరిపెల్లి రామయ్య ములుగు జిల్లాలోని ఇన్స్టిట్యూట్ కు ( ఎఫ్ సి ఆర్ ఐ) (యూనివర్సిటీ ఆఫ్ ఫారెస్ట్రి) కె పద్మశ్రీ ఖివనజీవిఖి దరిపెల్లి రామయ్య పేరు పెట్టాలి లని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పర్యావరణ ప్రేమికుడు పర్యావరణ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసి తన ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని. పచ్చదనం పరివ్యాప్తికి పరితపించి మొక్కలే ప్రాణంగా పర్యావరణమే ఊపిరిగా ఏడుదశాబ్దాలుగా తెలుగు నేలపై కోటి పైగా మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ ఖివనజీవి ఖిదరిపెల్లి రామయ్య సామాజిక సేవకు పర్యావరణ పరిరక్షణకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్రంలో ములుగు లో ఉన్న ఫారెస్ట్ కాలేజీ అండ్ రేసెర్చ్ ఇన్స్టిట్యూట్( ఎఫ్ సి ఆర్ ఐ ) (యూనివర్సిటీ ఆఫ్ ఫారెసెట్రి) కి పద్మశ్రీ వనజీవి దరిపెల్లి రామయ్యపేరు పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ఒక తీర్మానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఆదివారం విజ్ఞప్తి చేసింది. తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ హైదరాబాద్ రా ష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య అధ్యక్షతన కీర్తి ఖిశే పద్మశ్రీ ఖివనజీవి ఖిదరిపెల్లి రామయ్య మృతికి ఆదివారం శ్రద్ధాంజలి సమావేశం జరిగింది. పర్యావరణ రక్ష ణ పచ్చదనం పరివ్యాప్తిలో పద్మశ్రీ వనజీవి దరిపెల్లి రామయ్య పాత్ర సమాజంపై ప్రభావంఅనే అంశంపై సమావేశం జరిగింది. తెలంగాణ కుమ్మర సంఘం 88/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ వృక్షో రక్షితి రక్షితః అంటూ మొక్కలు పెంపకాన్ని ప్రారంభించారని. తమ కుటుంబ సభ్యులకు చెట్ల పేర్లను పెట్టడం హరిత హారంలో ఆయనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ అంబాసిడర్గా నియమించి సముచిత



గుర్తింపు ఇచ్చింది. ఇంటికి ఎవరు వచ్చినా ఒక మొక్కను గిఫ్టుగా ఇచ్చేవాడు. ఆయనను గౌరవిస్తూ ఆరవ తరగతి పాఠ్యాంశంలో రామయ్య జీవితాన్ని ప్రభుత్వం చేర్చడం కుమ్మర సామాజిక వర్గం గర్వించదగిన అంశం అని కనకయ్య అన్నారు. తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ రక్షణ లో జీవితా న్ని అంకితం చేసిన ధన్యజీవిఖి వణజీవి ఖిరామయ్య మరణం పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు .రెండు చేతులా విత్తనాలను వేధ జల్లి. చెట్లను పెంచి "అభినవ అశోకుడిగా". మిగిలిపోయారనివారి ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని కొల్లూరి అనిల్ కుమార్ అన్నారు. తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ లీగల్ అడ్వైసర్ ఖిహై కోర్టు సీనియర్ అడ్వకేట్ ఖిమలికంటి వెంకన్న ఖిమాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే మానవాళికి రక్షగా బలంగా నమ్మిన పద్మశ్రీ వనజీవి రామయ్య చేపట్టిన వృక్ష యజ్ఞాన్ని కొనసాగించడమే వారి మృతికి నిజమైన నివాళి అని వన జీవి రామయ్య ఆశయమైన కరెన్సీ నోట్లపై నాణేలపై మొక్కల బొమ్మలు ముద్రించాలని తన ఇంటిని మొక్కల మ్యూజియంగా మార్చాలన్న చిరకాల కోరిక తీర్చడానికి ప్రభుత్వం తగు కార్యాచరణతో ముందుకు రావాలని కోరారు. వనజీవిఖి పద్మశ్రీ అవార్డు గ్రహీత రామయ్య మరణం కుమ్మర సమాజానికి తీరని లోటు. కుమ్మర సమాజాన్ని వారి మరణ వార్త కలచి వేసింది .వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆభగవంతున్ని కోరుతూ సమావేశం తీర్మానించింది. సమావేశంలో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖఅసోసియేట్ అధ్యక్షులు ఉపాధ్యక్షులుఖి కార్యదర్శులు ఖికోశాదికారి సలహాదారులుఖిమలికంటి సిద్ధయ్య ఎలగందులఖి వెంకన్న ఖి దరిణీధర్ ఖినాంపెల్లిశంకర్ ఖి ఎన్ ఖిశంకర్ ఖి నమిలకొండ ప్రభాకర్ ఖిటి ఖియాదగిరి వివిధ విభాగాల అధ్యక్షులు ఖిడాక్టర్ వాస వేణి పరుశురాంఖి శంకర్ ఖికుమార్ ఖిసమ్మయ్య ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి చక్రపు త్రిమూర్తులుఖిసంపత్ వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు హాజరైన వారిలో ఉన్నారు.

# టాలెంట్ టెస్టులు నిర్వహించకూడదు

**- శ్రీ చైతన్య స్కూలుకు గుర్తింపు లేదు**

**- ఎంఈఓ రాజేశ్వరరావు**

**- కార్పొరేట్ మోసాలపై సత్తుపల్లిలో నిరసన**

సత్తుపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లిలో నారాయణ స్కూల్ లో ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుండగా పలువురు ఆ పాఠశాలకు వెళ్లి ఆందోళన చేశారు. టాలెంట్ టెస్టులు పేరిట విద్యార్థులను వారి తల్లిదండ్రులను చేస్తున్న మోసాలపై నిలదీశారు. అక్కడ ఆందోళన ఉద్రిక్త పరిస్థితికి దారి తీసిన విషయం స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వరరావు దృష్టికి వెళ్లడంతో ఆయన నారాయణ స్కూల్ కి వెళ్లి పరీక్షను నిలుపుదల చేశారు. విద్యార్థుల దగ్గర్నుంచి సమాధాన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. టీచర్లను క్లాసులకు పంపడం ఆపి అడ్మిషన్ల కోసం సెలవు దినాలు, ఎండ, రాత్రి అని చూడకుండా రోడ్ల వెంట తిప్పుతున్నారని , వారికి అడ్మిషన్లు టార్గెట్లు పెడుతున్నారని ఎంఈఓ దృష్టికి తెచ్చారు. టాలెంట్ టెస్టులు, అడ్మిషన్ టెస్టులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంఈఓ హెచ్చరించారు. టాలెంట్ టెస్ట్ విషయం జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని డీఈవో ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో నిరసన కారులు ఆందోళన విరమించారు. స్థానిక కార్పొరేట్ పాఠశాలల వారు తమ గొప్పను చాటుకునేందుకు, రాష్ట్రస్థాయి ర్యాంకులు తమవే అని ప్రకటించుకునేందుకు విజయవాడ ,గుడివాడ తదితర ప్రాంతాలలో పదవ తరగతి చదివి నమెరిట్ విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చి తమ పాఠశాల తరఫున ఫీజు కట్టి పరీక్షలు రాయించాలని స్థానిక ప్రైవేట్ పాఠశాలల వారు ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు. శ్రీ చైతన్య పేరిట స్కూలు లేదు. సత్తుపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ చైతన్య పేరిట నడుస్తున్న పాఠశాలకు ఆ పేరుతో గుర్తింపు ఉందా? అని విలేకరులు ఎంఈఓ ని దృష్టికి తీసుకువచ్చారు. శ్రీ చైతన్య పేరుతో తాము సత్తుపల్లిలో ఏ పాఠశాలకు గుర్తింపు ఇవ్వలేదని, గుర్తింపు లేని పాఠశాలలలో విద్యార్థులను చేర్చి మోసపోవద్దని ఈ సందర్భంగా ఎంఈఓ తల్లిదండ్రులకు సూచించారు. కార్పొరేట్ మోసాలపై విచారించి చర్య తీసుకోవాలని సత్తుపల్లి డివిజన్ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘ (టిఆర్ఎస్ ఎంఏ ) ఎంఈఓ రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేసింది.

# గాం చలో, బస్తీ చలో లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి

కల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో కల్లూరు మండల బిజెపి అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు గాం చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా, బీజేపీ జాతీయ తమిళనాడు కర్ణాటక సహ ఇంచార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ, పెరువంచ గ్రామం లో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యను భ్యసించిన ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ లో మౌలిక వసతులు నిమిత్తం 1,00,116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామంలోని రేషన్ దుకాణాన్ని సందర్శించి ప్రధాని మోదీ ఫోటో తప్పనిసరిగా ప్రదర్శించాలంటూ సూచించారు. అదే విధంగా శ్రీరక్ష డాక్టర్ గొంగూర వెంకటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు. పార్టీ సీనియర్ మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి. రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, నియోజకవర్గ కన్వీనర్ వీరం రాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, పడిగల మధుసూదన్ రావు, మట్టా ప్రసాద్, రామారావు, చల్లా నాగులు, బానోత్ విజయ్, బొర్రా నరసింహారావు, పాలకొల్లు శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, రెడ్డి వినయ్, గుండపనేని అనిల్, నాని, జాల అప్పారావు , శివ, పుల్లారావు , కృష్ణయ్య , నరేష్, రఘునాద్ రెడ్డి, కృష్ణారావు, కృష్ణమోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కేసిఆర్‌నే తెలంగాణకు శ్రీరామరక్ష

**సత్తుపల్లి సత్తా చాటుదాం.....**

**ఎన్నికలు పెట్టే దమ్ము ప్రభుత్వానికి లేదు....**

**అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డా..**

**రజతోత్సవ సభను విజయవంతం చేయండి...**

**సన్నహక సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు పిలుపునిచ్చిన సండ్ర వెంకట వీరయ్య**



పెనుబల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

కేసిఆర్ నే తెలంగాణకు శ్రీరామరక్ష అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో కర్నాటి భూమారెడ్డి మామిడి తోటలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో సండ్ర పాల్గొన్నారు. ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం సండ్ర మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. 27న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.. పార్టీ రజోకోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లను ఇండ్లుగా మార్చారని, రెవిన్యూ లో అంతా అయోమయం గా ఉన్నదని, ప్రభుత్వ కార్యక్రమాలను అన్ని సందిగ్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని, మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన వల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేడని, హెచ్సీయూలో పర్యావరణం ప్రమాదం లో పడిందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళమని, ఇప్పుడు కళ్యాణ లక్ష్మీ లేదు, షాది ముబారక్ లేదని తెలిపారు. అధికారం లోకి రావడం కోసం దళితులకు, రైతులకు మాయమాటలు చెప్పేరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని, పారిశుద్ధం మీద శ్రద్ధ లేదని తెలిపారు. కేసిఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని, రైతు బంధు లేదు, రుణమాఫీ లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు. ప్రజలు, రైతులు రైతు కూలీలు ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్, కేటీఆర్ మాత్రమే నని తెలిపారు. తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి లక్కినేని అలేఖ్య, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, లక్కినేని వినీల్, మండదవు అశోక్ కుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి నాగరాజు, కనగాల సురేష్, చెక్కిలాల లక్ష్మణరావు, చెక్కిలాల మోహన్ రావు, బివి. రామారావు, మండల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో గాలివడగండ్ల వాన భీభత్సం

**- శ్రీనగర్ కాలనీలో షెడ్డు కూలి ఇరువురికి గాయాలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండలంలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వీచిన గాలిదుమారం వడగండ్ల వాన భీభత్సాన్ని సృష్టించింది. మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో గాలి దుమారానికి జిలకర రమేష్ అనే వ్యక్తికి చెందిన రేకుల షెడ్డు ఇండ్లు కూలడంలో అతనితో పాటు కుమారుడు భరత్‌సింహాకు గాయాలయ్యాయి. అలాగే కాటాయిగూడెంలో పిడుగుపాటుకు ఇండ్ల సమీపంలో ఉన్న తాటిచెట్టుపైకి పిడుగు పడడంతో తాటిచెట్టుపై మంటలు చెలరేగాయి. అలాగే మండలంలోని రైతులు వేసిన వరిపంట కోతకు వచ్చిన సమయంలో గాలి దుమారం వర్షం పడడంతో పలు చోట్ల వరి పంట నేలకు ఒరిగింది. గాలి దుమారానికి పలు చెట్లు పడిపోవడంతో విద్యుత్ సరఫరాలో కూడా అంతరాయం ఏర్పడింది. అకాల వర్షాలకు రైతులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇటీవల గత వారం రోజులుగా అకస్మాత్తుగా వస్తున్న గాలిదుమారం వర్షాలకు, రైతులకు నష్టం వాటిల్లింది. వరి, మిర్చి, రైతులు తీవ్ర ఇబ్బందుల పాలు గురయ్యారు. పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాలతో ఆర్థికంగా దెబ్బతింటున్నామని రైతులు లభోధిభోమంటున్నారు.



## సీనియర్ నాయకుడు సుధాకర్‌కు పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామానికి చెందిన మాజీ బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటమళ్ళ సుధాకర్‌ను దుమ్ముగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధి ప్రవీణ్, యువజన నాయకుడు డింగి సందీప్‌రెడ్డిలు ఆదివారం సుధాకర్‌ను పరామర్శించారు. మంత్రి తుమ్మల ఇటీవల భద్రాచలం పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆ పర్యటనలో పాల్గొన్న సుధాకర్‌కు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి అకస్మారక స్థితిలోకి వెళ్ళగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు సమయస్ఫూర్తితో సీపీఆర్ నిర్వహించి అతని ప్రాణాలు కాపాడగలిగారు. అనంతరం ఖమ్మం ఆసుపత్రిలో చికిత్సలు పొంది సుధాకర్ స్వగ్రామం లచ్చిగూడెం వచ్చిన సందర్భంగా యువజన నాయకులు అతనిని పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, మేమంతా వెన్నుదన్నుగా ఉంటామని సుధాకర్‌కు వారు భరోసా ఇచ్చారు.

## చిరు వ్యాపారులపై గిరిగిరి ఫైనాన్స్ దందా

**- మితిమీరిన వడ్డీలతో కుదేలవుతున్న చిరు వ్యాపారులు**

**- వచ్చిన ఆదాయం అంతా వడ్డీలకే సరి**

కూసుమంచి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :



కూసుమంచి పట్టణంలో చిరు వ్యాపారులు గిరిగిరి ఫైనాన్స్ కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలకు తీవ్రంగా నష్టపోతున్నారు. రిజిస్ట్రేషన్ లేని ఫైనాన్స్‌లతో పాటు అక్రమ చీటీ వ్యాపారులు మితిమీరిన వడ్డీ వసూలు చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలనే తపనతో ఎవరికి వారే సొమ్ములు పొందుతున్నా, అధిక వడ్డీతో పాటు చెల్లింపుల్లో చిన్న లోపం వచ్చినా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వడ్డీ వ్యాపారుల వద్ద రోజువారీ ఫైనాన్స్ తీసుకోవాల్సిన పరిస్థితుల్లో, ఒక్క రోజు కిస్తీ ఆలస్యం అయితే వడ్డీకి వడ్డీ వేస్తూ రెండింతలు డబ్బులు వసూలు చేస్తున్నారని చిరు వ్యాపారులు వాపోతున్నారు. మార్కెట్‌లో పెరిగిన పోటీ, కుటుంబ అవసరాల నిమిత్తం పనిచేస్తూ వడ్డీ కట్టడం మరింత కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీటి వ్యాపారుల అక్రమ కార్యకలాపాలు కూడా వ్యాపారులకు తలనొప్పిగా మారాయి. చీటి డబ్బులు సమయానికి ఇవ్వక, డైలీ ఫైనాన్స్‌ల కోసం డబ్బులు నిలిపి వేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కొంతమంది పోలీసు అధికారులు గతంలో చర్యలు తీసుకున్నారు. కానీ ప్రస్తుతం దృష్టి సారించకపోవడంతో ఈ వీరి ఆగడాలు మరింత పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ అధికారులు, స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, రిజిస్ట్రేషన్ లేని ఫైనాన్స్‌లను, అక్రమ చిట్టి వ్యాపారాలను నిరోధించి తమ జీవితాలలో వెలుగు నింపాలని చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సంక్షేమానికి ఈ వ్యాపారాల నియంత్రణ తక్షణం అవసరమని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్..

కూసుమంచి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :



భారతీయ జనతా పార్టీ అదేశాలు అనుసరించి, ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ నెల్లూరి కోటేశ్వర రావు సూచన మేరకు కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. దానిలో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, నాయకులు, కార్యకర్తలు పరిసరాలు శుభ్రం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు దామల్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు బెల్లం మురళి , వడెంపూడి నరేష్, మహేంద్ర నాయక్, బద్దం వెంకట్ రెడ్డి, కూసుమంచి పెద్దలు పాల్గొన్నారు.






## ఉచిత నెలనెలా వైద్య శిభిరం విజయవంతం

నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్తః



అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా నిర్వహించిన 28వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 143 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బిపిలతో పాటు ఇతర సాధారణ వ్యాధులకు డాక్టర్‌లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరంకు ప్రతి నెల విశేషంగా స్పందన లభిస్తున్నదని ఆయన చెప్పారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిభిరంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్య సేవలను అందించిన ఎండి, జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్, ఎంబిబిఎస్ డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్, వాలంటీర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిపి చెకప్ చేసి మందులు వేసుకునే విధానంలో సేవలు అందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక హస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, వసుంధర ఒకేషనల్ విద్యార్ధులకు ఎన్‌జిఆర్ ఫౌండేషన్ తరుపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రెడ్డి, సభ్యులు కొంగర నారాయణరావు, ఎస్‌కే.జమాల్‌పాషా, వాలంటీర్‌లు సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నర్సింహారావు, ఏలూరి కోదండ రామారావు, సామాల మల్లిఖార్జున్‌రావు, బొడ్డు బాబూరావు, డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ప్రతిభాశాలి అవార్డు అందజేత

నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్తః



హైదరాబాద్ లోగల చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ కళా సంగీత నాట్యవేదిక నందు అపరమేధావిగా పేరొందిన కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆదివారం రామదాసు సాహితి కళా సేవా సంస్ద ద్వితీయ వార్షికోత్సవంను పురస్కరించుకుని ఆసంస్ద ప్రతినిధి డాక్టర్ దూతరామ కోటేశ్వరరావు, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా శాలువా కప్పి ప్రతిభాశాలి అవార్డును అందచేసారు. ఈ అవార్డు తనకు రావడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అన్నారు. ఇప్పటి వరకు తనకు 55 అవార్డులు వచ్చాయని, 97 చోట్ల సన్మానం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామకృష్ణ చంద్రమౌళి, డాక్టర్ విడి రాజగోపాల్, గంటా మనోహర్‌రెడ్డి, ప్రముఖ కవయిత్రి శీనమ్మ, హేమంత్‌సింగ్, ఉపేందర్, హనుమంతరావు, డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**మధిర అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేయండి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**రూ.141 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు**



మధిర ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మండలంలో పర్యటించారు. రూ.141 కోట్ల అంచనాలతో చేపట్టనున్న పాలు అభివృద్ధి కార్యక్రమాలకు రోడ్ల నిర్మాణాలకు ఆయన ఫోన్ పూజలు నిర్వహించారు. తొలుత ఎంతోకాలంగా వాగ్దానంగానే ఉండి అమలుకు నోచుకోని పట్టణ సుందరీకరణ చర్యలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.128 కోట్లతో ఆయన భూమి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన వంగవీడు గ్రామానికి చేరుకొని అక్కడ వంగవీడు నుండి బుచ్చిరెడ్డిపాలెం నక్కలగరువు వరకు రూ.5.28 కోట్లతో కొత్తగా నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అక్కడనుండి కృష్టాపురం గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం కృష్ణాపురం గ్రామం నుండి భగవాన్లపురం గ్రామం వరకు రూ.3 కోట్ల అంచనా తో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి పిల్లిగుట్టల మీదుగా ముస్లిం కాలనీ మీదుగా 100 పడకల ఆసుపత్రి వరకు రూ.4.5 కోట్లతో కొత్తగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్రీజ, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మ చైర్మన్ కర్ణాటి రామకోటేశ్వరరావు, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ ఆరిగల సంపత్ కుమార్, మున్సిపల్ డి ఈ నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దార బాలరాజు, కర్నాటి రామారావు, ఐలూరు సత్యనారాయణ రెడ్డి, పాటిబండ్ల సత్యంబాబు, రంగా హనుమంతరావు, మల్లాది వాసు, కోనధనీ కుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, బాజీ తదితరులు పాల్గొన్నారు.

**అధికారులతో సమీక్ష**

మధిర పర్యటనలో భాగంగా క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని డిప్యూటీ సీఎం నిర్వహించారు. మధిర నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో చేపడుతున్న అండర్ డ్రైనేజీ పనులతో పాటు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి ప్రణాళికలతో నివేదికలను సిద్ధం చేసి ఈనెల 16 లోగా తనకు అందజేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో మే మొదటి వారంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. ట్యాంక్ బండ్ పనులకు సంబంధించి పర్యటకశాఖ ఇరిగేషన్ ఆర్ అండ్ బి శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో ఉన్న సమీకృత మార్కెట్ భవనాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా రక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వేసవి ఎండ తీవ్రతల దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి నీ నివారించే దిశగా జాలిమూడి ప్రాజెక్టులో నీటిని పట్టణానికి సరఫరా చేసే విధంగా అవసరమైన చర్యలను చేపట్టాలని ఆయన ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎస్.భాస్కర్ రెడ్డి, ఎస్.ఈ. ఎన్.శ్రీనివాస్ రావు, మధిర మున్సిపాలిటీ డీఈఈ వై.నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పండ్లు,భోజనం ప్యాకెట్ పంపిణీ

**బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత**

ఖమ్మం ఏప్రిల్ 13, ప్రభాత వార్త:



భారత రాజ్యాంగం నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకను పుర స్కరించుకొని ఆదివారం ముందస్తుగా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు పండ్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ లో ఉన్న సి.ఎస్.ఐ చర్చ్ ఎదురుగా భిక్షాటన చేసే వృద్ధులకు,వికలాంగులకు పండ్లు,భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. నిరుపేదలకు ఒక పూట భోజనం పెట్టాలన్న సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక సేవ సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి నిరుపేదలకు తమ వంతు చేయూత అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవళిక, పంది వేణు,కె.సైదులు,సీతారాములు,గట్టికొండ చుక్కయ్య,పడిశాల వీరస్వామి,కె.కాశయ్య పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

రఘునాధపాలెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పాపటపల్లి లబ్ధిదారుడు కి అక్కెనపల్లి రామ్మూర్తి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దీప్లా నాయక్ బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ పూర్ణ రామ్మూర్తి నాయక్ తగరం రవీందర్ పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం.. వనజీవి జీవితం

**ఆయన మరణం బాధాకరం, తీరని లోటు**

**వనజీవి ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు వెళదాం**

**వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం రూరల్ (ప్రభాతవార్త)

వనజీవి రామయ్య మొక్కలు నాటి,చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షి ంచి సమాజానికే ఆదర్శవంతంగా నిలిచారని,ఆయన మరణం తీరని లోటని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలోని వనజీవి స్వగృహంలో ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి మంత్రి ,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి నివాళులర్పించారు. రామయ్య రెండు రోజుల క్రితం గుండె పోటుతో మరణించిన విషయం విదితమే.ఆయన అంత్యక్రియల కార్యక్రమానికి హాజరైన మంత్రి రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమాజాహితంకొరీ రామయ్య జీవించి ఉన్నంతా కాలం పర్యావరణ పరిరక్షణ లో తనవంతు పాత్ర పోషించిన





ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ...వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం లో దివంగత పద్మశ్రీ వనజీవి(దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరమని అన్నారు. పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మనకు కలిపించనంతగా దూరమయ్యారని, వారు చేసిన పనులు కలకాలం గుర్తుండిపోతాయని అన్నారు. ప్రభుత్వ పక్షాన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన, స్థానిక శాసనసభ్యునిగా తన పక్షాన వనజీవి రామయ్య ఆత్మ శాంతించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మనిషి జీవించినంత కాలం చేసిన మంచి పనులే వారిని చిరస్మరణీయులని చేస్తాయని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్య చేపట్టిన కార్యక్రమాలు యావత్తు దేశ ప్రజలు గౌరవించే విధంగా చేశాయన్నారు. వనజీవి రామయ్య చెట్లను పెంచే కార్యక్రమాన్ని జీవిత కాలమంతా చేశారని, ఎన్ని ఇబ్బందులు వచ్చిన, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న, వాటన్నిటినీ అధిగమించి, కోటి మొక్కలకు పైగా నాటారని అన్నారు. వేలాది కోట్ల విత్తనాలను, వందలాది ఎకరాల్లో జీవం పోశారన్నారు. పచ్చదనాన్ని పెంచడానికి, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయిన, ఒక పూట తిన్నా, తినకపోయిన మొక్కలు పెంచాలని, మొక్కలతో వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, వారి గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల అటవీ భూములు, ప్రభుత్వ భూములు, ఎక్కడైతే మొక్కను నాటోచ్చో, ఆ ప్రాంతాల్లో మొక్కలు నాటి, ప్రాంతాన్ని అద్భుతంగా పచ్చదనం చేశారని, పద్మశ్రీ అవార్డు అందుకున్నారని మంత్రి తెలిపారు.వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారని, వాటన్నిటినీ సాధ్యాసాధ్యాలు పరిశీలించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, వాటన్నిటిని నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.